నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం | 5 ఆగస్టు 2025 | పేజీలు 8









8 లో...



# గిద్దలూరులో 'పసుపు' పండుగ

**అట్టహాసంగా గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డు చైర్మన్ల ప్రమాణ స్వీకారం**

**మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో ప్రమాణ స్వీకారం - తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు, నాయకులు**

**కూటమి శ్రేణులతో గిద్దలూరు పట్టణంలో పండుగ వాతావరణం**

# స్కాంల కోసమే జగన్‌రెడ్డి స్కీములు

- నాసిరకం మద్యంతో భారీ స్కాంకు పాల్పడిన వైకాపా
- తన స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం
- వందల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, అభివృద్ధి పనులు
- వేల కోట్లతో పేదలకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు అమలు
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో స్కాంల కోసమే స్కీంలు పెట్టారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మద్యం విషయంలో జగన్ ప్రభుత్వం భారీ స్కాంకు పాల్పడిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను తాకట్టుపెట్టి స్వార్థపూరిత రాజకీయాలు చేశారని ఆక్షేపించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామిలు పర్యటించారు. ముందుగా రూ. 1.33 కోట్లతో కంభంలో, రూ. 70 లక్షలతో కందులాపురంలో, రూ. 40 లక్షలతో హజరత్ గూడెంలో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి గొట్టిపాటి

మిగతా 6లో





# బూచేపల్లి అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు

- లిక్కర్ స్కాంలో వైసిపి నాయకులు జైలుబాట
- దర్శి ఎమ్మెల్యే బూచేపల్లిపై మంత్రి స్వామి ఫైర్
- చంద్రబాబును విమర్శించే అర్హత బూచేపల్లికి లేదు
- జిల్లాకు ఇచ్చిన ప్రతి హామీ అమలవుతోందని స్పష్టం
- మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి

దర్శి, మేజర్‌న్యూస్: లిక్కర్ స్కాంలో వైసీపీ నాయకులు జైలుబాట పడుతున్నారని తాము అవినీతి చేసి ఎదుటి వారిపై బురదజల్లే సంస్కృతి వైసీపీ నాయకులకే చెల్లుతుందని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం మేడంవారి పల్లెలో సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి స్వామి, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి, అవినీతిపై మాట్లాడే అర్హత ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శి మండలం తూర్పువీరాయపాలెంలో ప్రారంభిస్తే స్వాగతించకుండా ఇలాంటి

మిగతా 6లో



# పేద విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం సింగరాయకొండలోని డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల సహకారంతో ఉచిత మెటీరియల్స్ మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 6లో

**ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు పదికి పెంపు**

**ఐఐటి, నీట్‌లో తృటిలో అర్హత కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్**

**గురుకుల పాఠశాల ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో మెటీరియల్స్ పంపిణీలో మంత్రి స్వామి**

# రైతు కంట నీరు కలెక్టర్ ఆపగలరా




సూర్య ప్రతినిధి బాపట్ల

బడా రాజకీయ పారిశ్రామికవేత్త మా గ్రామంలో పరిశ్రమలను పెట్టి వాటి వ్యర్థాలను చెరువులుగా మార్చడం వలన గాలి నీరు పర్యావరణంలో కలిసి ఆరోగ్యం క్షీణించి పోతు ందని, పంట పొలాలు బీడు పొలాలుగా మారుతు న్నాయని బాధిత గ్రామాల రైతులు కలెక్టర్ కు అర్జీ అందించి కన్నీరు పెట్టుకున్నారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం దమ్మన్న వారి పాలెం, బోలా యిపాలెం, దిండి వారి పాలెం పంచాయితీ గ్రామ రైతులు, పిట్టల వానిపాలెం మండలం ఖాజిపాలెం, పోతన కట్ల వారి పాలెం రైతులు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కు తరలివచ్చి కలెక్టర్ కు అర్జీ అందించారు. అర్జీ లో ఉన్న వివరాల మేరకు బిజెపి నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహించి పరిశ్రమలను స్థాపించారని ఆ పరిశ్రమల వల్ల మా గ్రామాల్లో జీవించలేని పరిస్థితి ఏర్పడిందని పరిశ్రమ వ్యర్థాలు గ్రామాలలో కలుషితమై గ్రామాలు ఖాళీ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, పొల్యూషన్ శాఖ వారికి అర్జీ ఇచ్చిన వారు తనిఖీలు నిర్వహించి తాత్కాలిక ఉపశమనం కలిగించారే తప్ప పరిష్కారం చూపలేదని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పత్రిక సమావేశం నిర్వహించి రొయ్యల పరిశ్రమల వ్యర్థాలను బయటకు పంపకుండా అక్కడే ఉంచుతున్నారని వాటి వల్ల మాకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని గాలి కాలుష్యం నీరు కాలుష్యం పంటలు బీడు పడిపోతున్నాయని, ప్రాణాంతకర వ్యాధులు సంభవి స్తున్నాయని,మా పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని మేమంతా వ్యవసాయ ఆధారిత రైతులమని గోడు వెళ్లబుచ్చారు. మా సమస్యను పరిష్కరించండి అని కలెక్టర్ కు అర్జీ అందించామని తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇది రైతు ప్రభుత్వం రైతుకి మేలు చేసే లక్ష్యంతోనే మేమంతా పని చెస్తున్నాం మీ సమస్యకు పరిష్కార మార్గం చూపు తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.



## నాగేశ్వరరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెదేపా నాయకుడికి పార్థివ దేహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాలవేసి నివాళులర్పించిన. పట్టణంలోని 24 వ వార్డు డ్రైవర్స్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మున్నం నాగేశ్వరరెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, ప్రెసిడెంట్ కుట్టుబోయిన రమేష్, కుక్కల శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి: కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో రైతులకు యూరియా కొరత ఏర్పడకుండా చూడాలని కలెక్టర్ జె వెంకట మురళి వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. సోమవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై రామకృష్ణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ షాపులో కూడా యూరియా కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూరియాను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మిన సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

## పిల్లలను చట్టపరంగా దత్తత తీసుకోవాలి: కలెక్టర్

సూర్య పతినిధి బాపట్ల: పిల్లలను తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టపరంగా మాత్రమే దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఐసి డేస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టపరంగా మాత్రమే దత్తత తీసుకోవాలన్నారు. చట్టపరంగా కాకుండా ఇతర మార్గాల ద్వారా పిల్లలను దత్తత తీసుకున్న ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు %షషష.ఝతీఝ.షఎస.స్త్రశీజ.ఱఅ% పోర్టల్ ను గానీ లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాపట్ల వారిని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు.



## బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

నగరం, మేజర్ న్యూస్: బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు ఎన్‌జీఓ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ జట్ల ఎంపికలో మండల కేంద్రమైన నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు నలుగురు ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. సోమవారం ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జూనియర్ బాలికల విభాగంలో ఎన్. సమీర, వి. హర్షిత, సబ్ జూనియర్ విభాగంలో ఎం. ఎస్తేర్, సిహెచ్. ఐశ్వర్యలు ఎంపికయ్యారు. వారిని పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సునా, ప్రిన్సిపల్ సిస్టర్ సజీవ, వ్యాయామోపాధ్యాయుడు గోపయ్య, సెక్రటరీ షేక్ మీరావలి తదితరులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్‌న్యూస్ : నగరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి అల్లపర్రు ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మండల పరిధిలోని ఆక్వా కల్చర్, పాన్ కల్చర్‌లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: చైర్మన్ గుంజి శ్రీనివాసరావు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు అన్నారు. నూతన కమిటీ ప్రమాణస్వీకారం, బాధ్యతల స్వీకరణ సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగి ంది. నూతన పాలకమండలిచే దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు ప్రమాణం చేయించారు. మొత్తం తొమ్మిదిమందితో ట్రస్టీలు, ఆలయ పూజారి ఎక్స్ఆఫిషియో తో కలిపి 10 మంది సభ్యులుగా ప్రభుత్వం నియ మించింది. వీరిలో చైర్మన్‌గా గుంజి శ్రీనివా సరావు, ట్రస్టీలుగా మంగమూరి సురేష్, దాసరి రామాంజనేయులు, రుద్రు ఆదిలక్ష్మి, కొడిమెల కోటేశ్వరమ్మ, చీమలదిన్నె వెంకటరమణ, కస్తూరి లక్ష్మీప్రసూన, బత్తుల సరిత, అద్దంకి ఆదిలక్ష్మి, ఎక్స్అఫీషియో సభ్యులు భాగవతుల నరసింహాచార్యులు ప్రమాణం చేశారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ గా గుంజి శ్రీనివాసరావును మంగమూరి సురేష్ ప్రతిపా దించగా మిగిలిన సభ్యులందరూ ఆమోదిం చారు. ముందుగా ఆలయంలో పాలకమండలి సభ్యుల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పాలకమండలి సభ్యుల్ని ఆలయ ఈవో మద్దినేని శ్రీనివాసరావు, కూటమి నేతలు అభినందించారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు చిలుకూరుపాడు విద్యార్థులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం నెల్లూరు జిల్లా చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చిలుకూరుపాడు నుంచి యుబర్ 14 యుబర్ 17 కేటగిరీలో ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి అనురాధ సోమవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కే.సతీష్, కే.సురేఖ, పి.రిషిత విద్యార్థులను అభినందించినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తెలిపారు. ఈ విద్యార్థుల క్రీడల నైపుణ్యం సహకరించినందుకు పిఈటి ఆర్.సుజాతను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు క్రీడల్లో కూడా ముందడుగులో ఉండాలని అప్పుడే పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు పొందాలని పిఈటి సుజాత ఈ సందర్భంగా తెలిపారు.

## పాపిరెడ్డిపల్లి మాలపల్లెలో సీతారాముల కల్యాణం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లి గ్రామ ఎస్సీ కాలనీ (మాలపల్లి) లో శ్రీ సీతారాముల ద్వితీయ వార్షిక తిరునాల మహోత్సవం కార్యక్రమం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి - రజినీ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సీతారామ కళ్యాణంలో మండల తెలుగుదేశం నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య కుమారుడు అజయ్ కుమార్ దంపతులు శ్రీవారికి కళ్యాణం చేయటం జరిగినది. వారికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రజనీ దంపతులు పట్టు వస్త్రములు చదివించడం జరిగినది. మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం తిరుపాలు రెడ్డి, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, సుమిత్ర, తిరుపతిరెడ్డి, సూరపు రెడ్డి రామలింగారెడ్డి, కూరాకు బాల నారాయణ, ఆలా బసవయ్య, నందనవనం గ్రామ తెలుగుదేశం నాయకులు పెంచికల రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, ఆకుపాటి శ్రీను, మురహరి శ్రీనివాసులు, మంగయ్య, మారం రెడ్డి వెంకట్ రెడ్డి, డీలర్ వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించటం జరిగినది.



## ఎన్‌బి పాలెంలో పోలేరమ్మ కొలుపులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి కొలుపులు సందర్భంగా గ్రామ ప్రజల సహాయ సహకారంతో పోలేరమ్మ తల్లి కొత్త విగ్రహం, బొల్లె అవులు, పావనము, వీర తాళ్లు కొత్తగా చేయించిన సందర్భంగా గ్రామం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

## ఎస్వికెపి కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాలలో పునఃప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సకల నరసింహులు అన్నారు. ఎస్‌వికేపి కళాశాలకు వంశపారంపర్య అధ్యక్షులుగా యక్కలి శ్రీనివాసరావు మరియు యక్కలి కాశీ విశ్వనాథం వ్యవహరిస్తున్నా రన్నారు. మార్కాపురంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్ అండ్ సైన్స్ కామర్స్ కళాశాల (ఎస్.వి.కే.పి కళాశాల)ను కలిసి 1967లో ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి ఎస్‌వికెపి కళాశాలలో విద్యనభ్యసించిన కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించారన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు రామడుగు కోటేశ్వరరావు, పెనుగొండ కేశవరావు, ఫిజికల్ డైరెక్టర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ మిరియాల నాసరయ్య, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, రిటైర్డ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యుని కలిసిన పగడాల



గిద్దలూరు, మేజర్ న్యూస్: హైదరాబా దులో మాజీ రాజ్యసభసభ్యులు డాక్టర్ కెవిపి రామచంద్రరావు కలిసిన గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏపీసీసీ ఎక్స్ జనరల్ సెక్రటరీ పగడాల రంగస్వామి లక్ష్మీనారాయణ కలిసి ప్రకాశం జిల్లా రాజకీయాలు జిల్లా సమస్యల గురించి కేవీపీతో మాట్లాడారు. కెవిపి రామచంద్ర రావు, రాహుల్ గాంధీని మనమందరం కలిసి ప్రధానమంత్రి చేద్దామని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన కోరిక మేరకు మనమందరం కలిసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దామని కె.వి.పి సలహా ఇచ్చారు.

## తూర్పుతక్కెళ్ళపాడు టిడిపి నాయకుడు పచ్చవ శ్రీనివాసరావు ఆత్మహత్య



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు తక్కెళ్ళ పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు పచ్చవ శ్రీనివాసరావు (61) సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పొలంలో వేప చెట్టుకు ఉరివేసుకొని మరణిం చినట్లు రేణింగవరం వినోద్ బాబు తెలిపారు. శ్రీనివాసరావు గత మూడు దశా బ్దాలుగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులుగా పనిచేస్తున్నారు. ఆయన మరణించాలన్న వార్త తెలియటంతో మండలంలోని పలువురు తెలుగు దేశం నాయకులు చేరి ఆయనకు నివాళులర్పించారు. ఆయనకు భార్యకుమార్తె,కుమారుడు ఉన్నారు. కుమార్తె, కుమారునికి వివాహాలయ్యాయి. శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకోవటానికి కారణాలు తెలియ లేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వినోద్‌బాబు చెప్పారు.

## ఉప్పలపాడులో ఆధార్ కేంద్రం
### ప్రారంభించిన సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో సోమవారం ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట రెడ్డి, పలువురు నాయకులు మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని గ్రామప్రజలకు ఆధార్‌కు సంభందించి ఇబ్బందులు లేకుండా సమస్యను కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఉప్పలపాడు సచివాలయంలో ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని పేర్లు నమోదు సవరణలు చిరునామా మార్పులు, చిన్నపిల్లలకు ఆధార్ నమోదు, ఆధార్ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి ఆధార్ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఇండ్ల లక్ష్మణ్, బొర్రాజు నారాయణ(రష్యా) దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కొత్త తిరపతయ్య, రాజశేఖర్, నాగభూషణం, సచివాలయం సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## 'మీకోసం'లో రెండు అర్జీలు దాఖలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీ కోసం కార్యక్రమానికి ఈ మేరకు రెండు అర్జీలు ప్రజల నుండి దాఖలైనట్టు సంతనూతలపాడు మండల తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సర్వే కొలతలకు సంబంధించి ఈ అర్జీలు వచ్చినట్టు తాహసిల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. మీకోసం కార్యక్రమంలో సంతనూతలపాడు మండల ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంఈఓ డి.వెంకా రెడ్డి, వెలుగు ఏపిఎం టి.బాబురావు, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, సంతనూతలపాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.సావిత్రి, మండల హౌసింగ్ ఏఈ కిరణ్ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ప్రతినిధి ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– 'మీకోసం'లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వేదికలో అందిన అర్జీలను సత్వ రం పరిష్కారించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహిం చిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్‌రెడ్డి, పార్ధసారధి, మాధురి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించేలా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్‌లు




కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్య హక్కును పరిరక్షించే దిశగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సంయుక్తంగా కనిగిరి ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణిస్తున్న మహిళలకు అత్యవసర పరిస్థితిలో ఉచిత శానిటరీ నాప్‌కిన్లు అందించే సేవను కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డిఎల్‌డిఓ శ్రీనివా సరెడ్డి, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం సోమవారం ప్రారంభించారు. చైర్మన్, డిఎల్‌డిఓలు మాట్లాడుతూ ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు మర్యాదతో కూడిన ఆరోగ్య సంరక్షణను అందిం చడమేనని శారీరక పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ, మహిళలు ఏసందర్భంలోనైనా సులభంగా శానిటరీ నాప్ కిన్లు పొందేందుకు ఈ సౌకర్యం ఏర్పాటు చేసి మహిళల ఆరోగ్య హక్కును కాపా డుతున్నందుకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ సందర్భంగా గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం కాపాడే దిశగా మా ఈ చిన్న ప్రయత్నం సమా జానికి ప్రేరణ కలిగించాలాని తెలిపారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ ఆర్టీసి బస్టాండ్ మహిళలకు సురక్షితమైన, పరిశు భ్రమైన స్థలంగా మారాలన్నదే మా ఆశయం అని అత్యవసర పరిస్థితిలో మహిళా ప్రయాణికులు డిపోలో అందుబాటులో ఉన్న ఉచిత శానిటరీ నాప్కిన్ వాడుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్‌హెల్ప్ రమేష్‌బాబు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం పట్ల గ్రామాల్లో ప్రజలను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని చీమకుర్తి ఎంపీడీవో కె.రాఘవేంద్ర పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణ జరిగిన సమావేశం నందు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు మరియు నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై ఈఅవగాహన సదస్సును నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీవో గారు పేర్కొన్నారు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు పూర్తిగా తెలియజేయా లన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచా యతీలో ఈ సమాచారహక్కు చట్టం పట్ల అవ గాహన కార్యక్రమాన్ని కల్పించాలని పంచాయతీ లకు కార్యదర్శులను ఆదేశించియున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి అజిత, పరిపాలన అధికారి వజ్జా శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి డివి భాస్కర్, పంచాయతీరాజ్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్, మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమ నిర్మాణానికి ఆర్ధిక సాయం



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు వాస్తవ్యులు కీర్తిశేషులు పుప్పాల వెంకటస్వామి భార్య పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి మన మలు పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్ మార్టూరు ఎంఎల్ఏపి కంపెనీ ఇంజనీర్ సురేష్ కుమార్ అమ్మ ఆశ్రమం పైఅంతస్తు స్లాబ్ వేయుటకు రూ.10,116లు సహా యంగా అందించారు. వారి తాతయ్య నాయనమ్మ పేరు తో అన్నదానం నిర్వహించి ఆశ్రమం నిర్మాణానికి రూ.10,116లు సహా యంగా అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు
### మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని 1వ, 2వ వార్డులలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటనలో భాగంగా వార్డులలో కాలువలు, చిల్లచెట్లు ఎక్కువగా ఉన్నాయని గుర్తించామన్నారు. పారిశుధ్యంపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి చెత్త వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటరీ సెక్రెటరీలను ఆదేశించారు. కమీషనర్ ఆదేశాల మేరకు ఇందిరకాలనీ, సాయినగర్, శివనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మురుగు కాలువలను శుభ్రపరిచి, చిల్లచెట్లను తొలగించారు. ప్రజలు వ్యర్ధాలను రోడ్ల మీద, డ్రైనేజ్ కాలువలలో వేయవద్దని, పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రెటరీలు తదితరులు ఉన్నారు.

## రైతులకు వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామ వ్యవసాయ సహాయ కులు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామా ల రైతు సేవా కేంద్రం సిబ్బ ందికి మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సబ్సిడీ ద్వారా ఇస్తున్న విత్తనాలు, ఎరువులు, సాగు చేసిన ప్రతి పంటను ఎప్పటికప్పుడు ఈ పంట యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యల్.మాల్యాద్రి అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐపై అవగాహన సదస్సు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సోమ వారం మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు మాట్లాడుతూ సమాచారం కోరిన వ్యక్తుల దరఖాస్తులపై తీసుకొనవలసిన చర్యలు ఎటువంటి సమాచారంను అర్జీదారులు అడగవలేనో, అడకూడని సమాచారములు దరఖాస్తు పై ఎన్ని దినముల లోపల చర్యలు తీసుకోనవలేనో, తదితర అంశాలు సమాచారానికి సంతృప్తి చెందని యెడల తదుపరి అప్పీల్ వెళ్ళు సందర్భాలు తదితర విషయాలపై అవగాహన సదసు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.వి.రమణారెడ్డి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.రమేశ్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, అనధికారిక సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్రావెల్, సిమెంట్ తూములు అందజేత

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూజిల్లపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామవాసి మద్దినేని కృష్ణ చైతన్య గ్రావెల్, సిమెంట్ తూములను అందజేశారు. వర్షపు నీరు కిందికి వెళ్ళ టానికి సిమెంట్ తూములు వేసి గ్రావెల్ పరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు జే.వెంకటేశ్వరరావు తెలిపారు. పాఠశాలలో నడకమార్గంలో వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు నిలబడి విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోకలకు ఆటంకంగా మారింది. ఇది గమనించిన గ్రామస్తులు గ్రామానికి చెందిన మద్దినేని కృష్ణ చైతన్యకు తెలియదు చేయటంతో గ్రావెల్, సిమెంటు తూములను ఆయన అందజేశారు. నీరు కిందికి వెళ్ళటానికి తూములు వేసి, పైగా గ్రావెల్ పర్చటంతో ఇప్పుడు సమస్య తీరిందని వెంకటేశ్వరరావు తెలిపారు. పాఠశాల సమస్యను పరిష్కరించినందుకు కృష్ణ చైతన్యకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.లావణ్య, కేమా వీరాంజనేయులు, వేల్పుల ఏడుకొండలు ధన్యవాదాలు తెలిపారు.



# మంచి కవిత్వానికి చిరునామా 'ఏకాంత స్పర్శ'



అద్దంకి, మేజర్‌న్యూస్: మంచి కవిత్వానికి చిరునామా ఏకాంత స్పర్శ పుస్తకం అని ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు అన్నారు. ప్రముఖ గాంధేయవాది అవనిగడ్డ మాజీ శాసన సభ్యులు, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు కృష్ణాజిల్లా అవనిగడ్డలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాహితీ స్రవంతి అధ్యక్షులు ప్రముఖ వచన కవి చందలూరి నారాయణరావు వ్రాసిన "ఏకాంత స్పర్శ" కవితా సంపుటిని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక మీదనే రెండు కవితలు చదివి అభినందించారు. జీవితంలో పలు అనుభవాల్ని అక్షర రూపంలోకి తీసుకువచ్చిన నారాయణరావును అభినందిస్తూ "ఏకాంత స్పర్శ మంచి కవిత్వానికి చిరునామా" అని ప్రశంసించారు. అంతేకాక తెలుగు పదాలని, భాషను, సంస్కృతికి కాపాడే దిశగా కవిత్వం కూడా ఉపకరిస్తుందని, ఇంకా మునుముందు మంచి మంచి కవితలతో అభివృద్ధిలోకి రావాలని అన్నారు. అదేవిధంగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వచన కవిత్వాన్ని రాస్తున్న మంచి కవులలో నారాయణ రావు ఒకరనీ, గతంలో ఆయన వ్రాసిన రెండు పుస్తకాల కవితలతో అందరికీ సుపరిచితులని వేదిక మీద పరిచయం చేస్తూ అభినందించారు. ఈ శత జయంతి వేడుకల్లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం కోసం ఎంత దూరం నుంచి రావడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా చందలూరి నారాయణరావు మాట్లాడుతూ వేదిక మీద ఉన్న మాజీ మంత్రులు వసంత నాగేశ్వరరావు, నన్నపనేని రాజకుమారి, శాసనమండలి సభ్యులు అలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ మొదలైన ప్రముఖులు అందరి సమక్షంలో పుస్తకాన్ని ఆవిష్కరణ జరగటం చాలా సంతోషంగా ఉందని బుద్ధప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండలి వెంకట కృష్ణారావు గురించి ఓ కవిత వ్రాసి వినిపించారు. ఆయన జీవిత విశేషాలను గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థిని విద్యార్థులకు ఓ పాఠ్య గ్రంథంగా ఆయన జీవితాన్ని అందించాలని కోరారు. ఈ సభలో సాహితీ స్రవంతి సహాధ్యక్షులు మిట్టా కామేశ్వర శర్మ పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డు చైర్మన్ల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా నియమించబడిన గిద్దలూరు, కంభం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్లు, సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు, సభ్యులను అభినందించారు. గత ఐదేళ్ల వైకాపా హయాంలో నిర్వీర్యమైన మార్కెట్ యార్డుల వ్యవస్థను తిరిగి బలోపేతం చేయాలని, పంట ఉత్పత్తుల స్టోరేజీ సదుపాయాలను మెరుగుపర్చాలని, దళారీల పెత్తనం లేకుండా రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని నూతన మార్కెట్ యార్డు ఛైర్మన్లు, సభ్యులను వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల నుంచి వినతలు స్వీకరించిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి వినతలు స్వీకరించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన తమ సమస్యలపై మంత్రి డాక్టర్ స్వామికి వినతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని పనిచేస్తుందని తెలిపారు. ప్రజాక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్, గిద్దలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేశారు. మోదటగా కంభం పట్టణంలోని సీసీ రోడ్ల పైలాన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం బేస్తవారిపేటలోని సిసి రోడ్ల ప్రారంభోత్సవంలోని పైలాన్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం రాచర్ల మండలంలోని మేడం వారి పల్లి లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం గిద్దలూరు పట్టణంలో గిద్దలూరు ఏఎంసి ఆవరణలో గిద్దలూరు ఏఎంసి, కంభం ఏఎంసి పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య యాదవ్, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నుకసాని బాలాజీ, రాష్ట్ర మారిటైమ్ కార్పొరేషన్ ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఏఎంసీ ఛైర్మన్‌గా బైలడుగు బాలయ్య, కంభం ఏఎంసి ఛైర్మన్‌గా పూనూరు భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తెలుగుదేశం కార్యకర్తలు తరలివచ్చారు.

## తిరుపతి లడ్డు ప్రసాదానికి 310 ఏళ్లు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: తిరుమల-తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి(శ్రీవారి) ఆలయంలో తిరుమల లడ్డూను ప్రసాదంగా ప్రవేశపెట్టి 310 సంవత్సరాలు పూర్తయినాయి.శ్రీ వేంకటేశ్వరునీకి లడ్డూలు సమర్పించే సంప్రదాయం 1715 సంవత్సరంలో ఈ తేదీన ప్రారంభమైనదని భట్టిప్రోలు స్థానిక శివాలయం అర్చకులు దండిభట్ల ఛాయానంద్ బాబు సోమవారం తెలిపారు.ఆనాటి నుండి నేటి వరకు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు అందించటం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.



## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన రామచంద్రారెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన 'గురు వందనం - ఛ్చత్ర అభినందన' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి, హర్యానా రాష్ట్రానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన సత్కారం చేశారు. అలాగే విద్యార్థులకు అభినందనలు తెలిపి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ, శాసనసభ, లోకసభ, గవర్నర్ పదవుల్లో ప్రజలకు అహర్నిశలు సేవలందించిన బండారు దత్తాత్రేయ రాజకీయ జీవితంలో ఒక అజాత శత్రువుగా, అందరికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. నిత్య ప్రజాసేవకుడిగా నిబద్ధతగల నేతగా ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్‌లు సోమవారం రాత్రి తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న వసతి సౌకర్యాలు, భోజన మెనూ నిర్వహణ పరిశీలించి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాలికల వసతి గృహాన్ని వెలిగండ్ల ఎస్సై జి.కృష్ణ పావని ఆదివారం రాత్రి తనిఖీ చేశారు. తనిఖీలో భోజనం సరిగా లేక పోవడం, వసతి ఇతర సౌకర్యాలు సక్రమంగా లేక పోవడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో సౌకర్యాలు ఇంకా మెరుగుపర్చాలని, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. విద్యార్థినుల భవిష్యత్తు దృష్ట్యా హాస్టల్ వసతుల విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా, మెనూ నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోతే చర్యలు తప్పవని వసతి గృహం నిర్వాహకురాలిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి శివ నాయక్, ఎస్సై టి.శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

## వేగంగా నీడ్ బేస్డ్ సర్వే పూర్తి చేయాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: నీడ్ వేస్ట్ సర్వే త్వరగా పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్,దత్తత చేయుటలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మండల ప్రత్యేక అధికారులకు, మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొన్ని మండలాల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్, దత్తత చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. బంగారు కుటుంబాలు మార్గదర్శకులుగా నమోదైన వారిలో యొక్క వివరాలను గ్రామసభల ద్వారా పరిశీలించి అనర్హులను నిర్ధారించి ఆ వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని, అనర్హులను తొలగించాలని ఆయన అధికారులకు సూచించారు. నీడ్ బేస్డ్ సర్వే లో వేమూరు 45%, పర్చూరు 45%, బాపట్ల నియోజకవర్గ 40%, అద్దంకి నియోజకవర్గం 35%, చీరాల నియోజకవర్గం 29%, రేపల్లె నియోజకవర్గం లో 30% మాత్రమే చేసినట్లు గణాంకాలు తెలుపుతున్నాయని ఆయన అన్నారు. నేటితో నీడ్ బేస్డ్ సర్వే కు చివరి రోజని ఆయన తెలిపారు.

## జాతీయ జెండా ప్రస్ఫుటంగా కనిపించాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మొదటి విడతగా ఈనెల 5 నుంచి 8వ తేది వరకు, రెండో విడతగా 9 నుంచి 12వ తేదీ వరకు, మూడో విడతగా 13 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే వినూత్న కార్యక్రమాలలో జాతీయ జెండా ప్రస్ఫుటంగా కనిపించే విధంగా ఫోటోలు తీసి %షషష.ష్ణుతీ ప్రష్ణుతీ¯అతీఖఅస్త్రు.ఎశీఎ% వెబ్సైట్ నందు నమోదు చేయాలని ఆయన తెలిపారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు మై తరంగ అనే అంశంపై పోటీలు నిర్వహించాలని, ఆ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని పాబోలువారిపల్లిలో భక్తిశ్రద్ధలతో సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం వేడుకల నడుమ జరగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పుష్పాలు, పటాకులతో హరివిల్లులా ముస్తాబయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు ఆయనను శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యారవ రమాశ్రీనివాస్, బొల్లా నరసింహారావు నెలకుర్తి మహేశ్వరరావు కోటపాటి నరసింహారావు కోటపాటి వెంకటేశ్వర్లు కోటపాటి రాజశేఖర్, ఆవుల నాగేశ్వరరావు, మార్నేని రామకృష్ణ, మార్నేని మాలకొండయ్య, మార్నేని మాల్యాద్రి, చీమలదిన్నె వెంగయ్య, చీమలదిన్నె రవీంద్రబాబు, బాసు శ్రీనివాసులు రెడ్డి, కందుల పిచ్చిరెడ్డి, జింక మధు, దండిబోయిన మల్లికార్జున, గుర్రాల నాగేశ్వరరావు, ఉప్పుటూరి మల్లికార్జున, రాజశేఖర్, శ్రీనివాసులు రెడ్డి, ఉప్పుటూరి మహేష్ పాల్గొన్నారు.



## ప్రారంభమైన సీతారాముల విగ్రహ ప్రతిష్ట



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి విగ్రహ శిఖర కలశ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం సోమవారం నుండి మూడు రోజులపాటు జరుగనుండగా వైభవంగా ప్రారంభమైంది. సోమవారం గణపతి పూజ, స్వస్తి, పుణ్యాహ వచనము, మాతృక పూజ ,పంచకవ్యప్రాసనము, రక్షబంధనం, యాగశాల ప్రవేశం, కలిసస్థాపన, యంత్రములకు అభిషేకాలు, మంగళహారతి తో ప్రారంభమయ్యాయి. అంకురార్పణ విగ్రహముల జలాది, కలశ ఆవాహనములు, అగ్ని ప్రతిష్ట, దీక్షా హోమము, మూల మంత్ర అనుష్టానములు, లలితా సహస్రనామ పారాయణము, కుంకుమార్చన, మంగళహారతి, కార్యక్రమాలు నిర్వహించారు. చాకిరాల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వందలాదిమంది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాలను కేటీఆర్ టెక్నో స్కూల్ అధినేత కార్యక్రమ నిర్వాహకులు కుందూరు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. హోమ కార్యక్రమాలను శ్రీ రావినూతల రమేష్ శర్మ బ్రహ్మత్వమున జరుగుతున్నాయి. కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహణ జరుగుతుంది. ఈకార్యక్రమాలు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.

# ఘనంగా బిటెక్ మొదటి ఏడాది విద్యార్థులకు స్వాగతం





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరం లోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరం బీటెక్ విద్యార్థుల స్వాగత (ఇనాగురల్) కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా క్విస్ కళాశాలను ఎంచుకున్న విద్యా ర్థులకు స్వాగతం చెప్తూ ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటుచేశారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి మొదటి ఏడాది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మొదట సరస్వతిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సూర్య కల్యాణ్ చక్రవర్తి కాలేజి పెట్టిన మొదటి ఏడాది 180మంది విద్యా ర్థులు చేరారని, ఆ సంఖ్య ఇప్పుడు దాదాపు 2వేలకు చేరిందని అన్నారు. 27ఏళ్లలో విద్యాసంస్థల్లో ఎన్నో మార్పులు వచ్చాయని, ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. గత ఏడాది 928పైగా ఉద్యోగాలు విద్యార్థులకు వచ్చాయని చెప్పారు. ప్రతి విద్యార్థి తరగతులకు హాజరై ఉన్నత భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనం తరం కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.సుబ్బారావు, కల్యాణ్ చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాలలోని డీన్‌లు, డైరెక్టర్‌లు, హెచ్ వోడీలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మొదటి సంవత్సరం హెచ్ వోడీ డాక్టర్ గంటా శ్రీనివాసరావు విద్యార్థులకు అభిన ందనలు తెలియజేశారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ డీన్ జగదీశ్ కళాశాలలో అందిస్తున్న ప్రత్యేక ట్రైనింగ్ ప్రోగ్రామ్ గురించి వివరిం చారు. కార్యక్రమంలో శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్, డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్‌వోడీలు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా పోలీసు 'మీకోసం'కు 67 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులపై అధిక దృష్టి సారించి, బాధితులకు తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో 67 ఫిర్యాదులు వచ్చాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, చీటింగ్,జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవత ఆలయ ప్రతిష్టా మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యేలు అన్నా ఉడుముల

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇరసలగుండం గ్రామంలో శ్రీ నాగులరపు ఎల్లమ్మ దేవత ఆలయ ప్రతిష్టా మహోత్సవంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డిలు పాల్గొని పూజలు చేశారు. అర్చకులు మంత్రోచ్చర్ణతో ప్రత్యేక పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, సర్పంచి గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వివి



రమణారెడ్డి, వైయస్సార్సీపి నాయకులు గొలమారి



చెన్నారెడ్డి, ఆవుల రెడ్డి ప్రకాష్ రెడ్డి, పాల్గొన్నారు.



## మూల్యాంకన పుస్తకాలతో సులభతర విద్య : ఎంఇఓలు

సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్:మూల్యాంకన పుస్తకాలు విద్యార్థులకు సులభతర విద్యతో సమగ్ర విశ్లేషణకు ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ అధికారులు జె.ప్రసాదరావు,ఆర్.కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు సంభందించిన మూల్యాంకన పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేసిన విద్యామిత్ర కిట్లు బయోమెట్రిక్ ఆథెంటికేషన్ వెంటనే వేయించి పూర్తిచేయాలని ఎంఇఓలు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, యంఐయస్ కోఆర్డినేటర్ దీప్తి, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- జేసి గోపాలకృష్ణకి ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ వినతి
- జర్నలిస్టుల డిమాండ్స్ డే విజయవంతం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ఫెడరేషన్ జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాకమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీకోసం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లోని జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అవార్డులను ప్రదానం చేయాలని, రాష్ట్ర, కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమం నిర్మాణం అంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జెసి రోణంకి గోపాల కృష్ణ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎస్వి బ్రహ్మం, జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, మీడియా కోఆర్డినేటర్ ఎల్. రాజు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి. నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, ప్రజాశక్తి డెస్క్ ఇన్చార్జి ఆర్.తారక రామారావు, ఎస్.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## బూచేపల్లి అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు

**మొదటి పేజీ తరువాయి** విమర్శలు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో నాలుగేళ్లు దర్శి వైపు చూడని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి ప్రజల గురించి మాట్లాడే హక్కు ఎవరిచ్చారన్నారు. మీరు అవినీతి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. లిక్కర్ స్కాం అవినీతిలో కూరుకుపోయి 3,500 కోట్లు దోచుకుని నోట్ల కట్టలతో వీడియోలు బహిర్గతం చేస్తున్నాయని చెప్పారు. ఆ పార్టీ బిగ్ బాస్, మిగతా అందరూ అడ్డంగా దొరికిపోయారని, లిక్కర్ స్కాంలో వైసీపీ అధినేత జగన్‌రెడ్డి అండ్ సైకో బ్యాచ్ అడ్డంగా బుక్కయ్యారని తెలిపారు. త్వరలోనే జైలుకు వెళతారు, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదని, సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రైతుల కోసం 75 ఏళ్ల వయసులో ఉన్న సీఎం చంద్రబాబు రైతుల పొలాల్లో కూర్చొని రైతుల కోసం వారి సందేహాలను నివృత్తి చేస్తూ మూడు గంటల పాటు రైతులతో మమేకమై ఎర్రటి ఎండలో రైతు కష్టాలు తెలుసుకున్నారని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తే వైసిపి నేత శివప్రసాద్‌రెడ్డి సెట్టింగులని హేళన చేస్తున్నారని, ఆనాడు జగన్మోహన్ రెడ్డి పరదాలు కట్టుకొని పర్యటనలు చేశారని, భయంతో ప్రజల మధ్యకు రాకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని పథకాలు అమలు చేశారని దుయ్యబట్టారు. అవినీతి గురించి మాట్లాడే అర్హత లేదని, తప్పు చేసిన వారెవరైనా శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఇసుక ప్రజలకు సక్రమంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుతుందని స్పష్టం చేస్తున్నాము. ట్రాక్టర్ 1300కు నేరుగా రైతులు వాగులకు వెళ్లి తెచ్చుకుంటున్నారని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందుల్లేవని ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ అవినీతి గురించి మాట్లాడే అర్హత మీకెక్కడదని, లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిపోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసినంత అభివృద్ధి ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. వైసీపీ నాయకులు బుద్ధిహీనులై అలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఒకేసారి వెయ్యి పెన్షన్లు పెంచారని గుర్తుచేశారు. జిల్లాకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, వెలుగొండ ప్రాజెక్టు త్వరలో జిల్లా ప్రజలకు అంకితం చేయబోతున్నామన్నారు. ఏడాదిలో పూర్తిచేసి ప్రకాశం జిల్లా రైతాంగానికి వెలుగొండ నీరందిస్తామన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో నాలుగు కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నామని, విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి లోఓల్టేజి సమస్య లేకుండా చూస్తున్నామని తెలిపారు. మార్కాపురం జిల్లాగా ఇస్తామన్న హామీని కూడా అమలు చేయబోతున్నామన్నారు. అదేవిధంగా గుండ్లకమ్మలో గేట్లు కొట్టుకుపోయి ఇసుక దోచుకున్నారే తప్ప పట్టించుకున్న పాపాన పోలేదని, మా ప్రభుత్వం వచ్చాక గుండ్లకమ్మలో గేట్లను నిర్మించి నీటిని నిల్వ చేసి చాపలు పట్టుకునే వారికి, రైతులకు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరందేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఇలా మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఏమి చేయలేదని వైసిపి బుద్ధిహీనతతో మాట్లాడుతుందని గొట్టిపాటి రవికుమార్ ఎద్దేవా చేశారు.

## పేద విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు



**మొదటి పేజీ తరువాయి** సూచన మేరకు రాష్ట్రంలోని గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు మూడు నుంచి 10కి పెంచామన్నారు. ఐఐటి, నీట్‌లో తృటిలో అర్హత కోల్పోయిన ఎస్సి, ఎస్టీ గురుకులాల వద్యార్థులకు ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ లాంగ్ టర్మ్ కోచింగ్ శిక్షణకు నారాయణ విద్యాసంస్థలు తమస్టాఫ్‌ను ఉచితంగా ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ, ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కి స్టాఫ్‌ని ఇచ్చినందుకు మంత్రి నారాయణకు మంత్రిస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## పచ్చా శ్రీనివాసరావుకు మంత్రి గొట్టిపాటి రవి నివాళి



పంగులూరు, మేజర్ న్యూస్: తూర్పు తక్కెళ్లపాడు తెదేపా సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ పచ్చా శ్రీనివాసరావు అకాల మృతి చెందగా, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం రాత్రి వారి నివాసానికి వెళ్లి శ్రీనివాసరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, గరిమిడి జగన్మోహనరావు, సింగరు, వై శ్రీనివాసరావు, వలపర్ల సుబ్బారావు, నార్న శ్రీకాంత్, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, గుర్రం రాజశేఖర్, అమర్తపూడి చిన్న, కోమటి ప్రసాద్, గొల్లపూడి ఆంజనేయులు మృతదేహానికి నివాళులర్పించారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 79వ స్వాతంత్ర్యదిన వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై సోమవారం ఆమె అన్ని శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అతిథులకు ఆహ్వానం, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం, ప్రభుత్వ పథకాలు తెలియజేసేలా శకటాలు, ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు, ప్రతిభ చూపిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, వీటిని వీక్షించేందుకు విద్యార్థులను తరలించడంపై ఇప్పటినుంచే సంబంధిత శాఖలు దృష్టిసారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. శకటాలపై పథకాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా ముద్రించాలని, ఆయాశాఖల ఉన్నతాధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. వేడుకల రోజున ఉదయం 8:30 గంటలకల్లా విద్యార్థులను పూర్తిస్థాయిలో పరేడ్ గ్రౌండ్లోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈనెల 10వ తేదీ నాటికి ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలను పంపించాలని స్పష్టం చేశారు. పీ-4 పథకంలో మార్గదర్శకులను చురుకుగా గుర్తించిన వారిని, స్వతహాగా మార్గదర్శకులుగా మారిన అధికారులను ప్రశంసా పత్రాలు పొందేందుకు అత్యధిక అర్హులుగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. విద్యార్థులలోనూ, ప్రజలలోనూ స్వాతంత్ర్య పోరాట గొప్పదనాన్ని, విలువలను తెలిపేలా 'హర్ ఘర్ తిరంగా' పేరుతో ప్రతిరోజు వివిధ స్థాయిలలో కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## స్కాంల కోసమే జగన్‌రెడ్డి స్కీములు

**మొదటి పేజీ తరువాయి** ప్రారంభించారు. అనంతరం బెస్తవారిపేటలో రూ.1.83 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొమరోలు కసినపల్లిలో రూ.3.60 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్‌స్టేషన్‌కు సహచర మంత్రి స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాచర్ల మేడంవారి పల్లెలో రూ.3.90 కోట్లతో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే వందల కోట్ల రూపాయిలతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమత్తులతో పాటు నూతన రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా పేదల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామని వెల్లడించారు. రూ.33 వేల కోట్లను పింఛన్ల పంపిణీ కోసమే వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా రూ.10వేల కోట్లను తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరే ఆగస్టు 1న లక్షకు పైగా స్పౌజ్ పెన్షన్లను అందించామని తెలిపారు. అదే విధంగా యర్రగొండపాలెంలో రూ.66కోట్లతో 220కెవి సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు.

### వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులు

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లను విర గొట్టి ఇసుక అక్రమ రవాణా చేశారని, కూటమి ఏర్పడిన తరువాత గుండ్లకమ్మకు గేట్లు బిగించి రైతులకు నీటిని ఇవ్వడమే కాకుండా చేప పిల్లలను వదలడం ద్వారా చేపలు పట్టే వారికి జీవనోపాధి కల్పించామని వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. చెప్పిన విధంగా రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నేతన్నల చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. నేతన్నల ఉచిత విద్యుత్ పథకం కోసం కూటమి ప్రభుత్వం రూ.125 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్న వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహా రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.



## సరిహద్దు దేశాలతో విద్యుత్ లైన్లు, వాడకంపై తీసుకుంటున్న చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సరిహద్దు దేశాలతో విద్యుత్ లైన్లు, వాడకంపై తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. భారతదేశం విద్యుత్ లైన్లు కలిగి ఉన్న ఇతర సరిహద్దు దేశాలు, విద్యుత్ సరఫరాలు, కేటాయించిన, వాడిన నిధులు, రాబడి, చెల్లింపు, దిగుమతి తగ్గింపు చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్‌శాఖ సహాయకమంత్రి సరిపద్‌నాయక్ సమాధానం ఇచ్చారు. సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్‌లతో బాగా ఉపయోగపడే విద్యుత్ లైన్లను భారతదేశం కలిగి ఉన్నందని, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక దేశాలతో లైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు చేయబడగా, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సౌది అరేబియా, సింగపూర్‌లతో కొత్త లైన్లు ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. నిధులకు సంబందించి విద్యుత్ ప్రసారదారులు చూచుకుంటారని, ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించదని తెలిపారు. 2020-21 నుండి 2025-26 వరకు భూటానుతో 4990 మిలియన్ యూనిట్లు ఎగుమతి 37443 మి.యూ. దిగుమతి, బంగ్లాదేశ్ కు 41327 మిలియన్ యూనిట్లు ఎగుమతి జరిగిందని, నేపాలుతో 9666 మిలియన్ యూనిట్లు ఎగుమతి మరియు 5478 మి.యూ దిగుమతి జరిగిందని మయన్మారుకు 47మిలియన్ యూనిట్లు ఎగుమతి జరిగిందని తెలిపారు. సరిహద్దు దేశాలతో ఎగుమతి, దిగుమతి అనేది ఆయా సీజన్ల బట్టి మారుతుంటదని ఈ సర్దుబాటు విధానం వలన ఆయా ప్రాంతాలవారికి ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## వర్షం వస్తే.. లేచి నిల్చోవాలి

**కనిగిరి డిపో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం**





పామూరు, మేజర్‌న్యూస్: బస్సు కదిలిందంటే ప్రయాణం సాగుతుందను కుంటారు ప్రజలు. కానీ సోమవారం పామూరు రూట్లో నడిచిన కనిగిరి డిపో బస్సు ఏపి27జెడ్ 0232లో ప్రయాణానికి బదులు శిక్ష అనుభవించారు. కారణం బస్సు పైకప్పు నుంచి వర్షపు నీరు కారడంతో బస్సు లోపలే వర్షం కురిచినట్టు మారింది. సీట్లు తడిచిపోవడంతో కూర్చోలేక వృద్ధులు, మహిళలు, చిన్నారులు నిల్చొనే ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇలాంటి బస్సులను ముందే గుర్తించి మరమ్మతులు చేయాల్సిన అధికారులు ఏమయ్యారని ప్రయాణికులు నిలదీస్తున్నారు.

# ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయండి: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల

అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే



సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ లో జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడి వివరాలు ఇ - శ్రమ్‌లో నమోదు చేయాలి



సూర్యా ప్రతినిధి బాపట్ల: అసంఘటిత రంగంలోని కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రత కార్డు కొరకు ప్రతి కార్మికుడి వివరాలు ఇ శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆక్వా ప్రాసెసింగ్ సెంటర్లు, గ్రానైట్ మైనింగ్, గ్రానైట్ కటింగ్, పాలిషింగ్, ఎం ఎస్ ఎం .ఈ మొదలగు పారిశ్రామిక కేంద్రాలలో, వాణిజ్య కేంద్రాల్లో పనిచేస్తూ చట్ట పరిధిలోకి వచ్చే ప్రతి కార్మికునికి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి కార్మికుడిని ఈ శ్రమ్ లో నమోదు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోతే వారికి వచ్చే ప్రయోజనాలను అందించడానికి ఆధార్ తో పాటు వారి వివరా లను నమోదు చేయాలని కార్మిక శాఖ అధికారికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## విష జ్వరంతో ఒకే కుటుంబంలో భార్యాభర్తలు మృతి





నగరం, మేజర్‌న్యూస్: విష జ్వరంతో బాధపడుతూ ఇద్దరు మృతి చెందిన ఉదంతం సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం మండల పరిధిలోని ఈదుపల్లిలో విష జ్వరాల కారణంగా తుమ్మల సుబ్బారావు (35) గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా అతని భార్య మహాలక్ష్మి సోమవారం మృతి చెందింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గత కొంత కాలంగా ఈ గ్రామంలో విషజ్వరాలతో బాధపడుతూ, ప్రతి ఇంటిలో ఇద్దరు, ముగ్గురు రోగులు పంచాన పడుతున్నారు. రక్తంలో కణాల సంఖ్య తగ్గిపోవటం, నీరసంలాంటి లక్షణాలతో బాధపడుతూ వైద్యం కోసం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. విష జ్వరంతో బాధపడుతున్నా కనీసం ప్రభుత్వ వైద్య సిబ్బందిలోగాని, గ్రామ పంచాయితీ సిబ్బందిలోగానీ ఎలాంటి స్పందన కన్పించటంలేదని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. గ్రామంలో పరిశుభ్రత పాటించి, ఇళ్ళల్లో ఉన్న నీటి గుంతల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లించి రోగాలు ప్రభలకుండా చర్యలు చేపట్టాలని, వైద్య శిబిరం ఏర్పాటుచేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడాలంటూ గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



## గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉంటే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఎదుగు తారని అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి తెలియజే శారు. గర్భిణీ స్త్రీ గృహ దర్శనం కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబేద్కర్ నగర్ అంగన్వాడి సెంటర్ పరిధిలో గర్భిణీ స్త్రీల గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ వైద్య అధికారుల సూచనలు పాటించాల న్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంవంతమైన శిశువు తయారవుతారని వివరిం చారు. ఈ సందర్భంగా వారికి మెడికల్ కిట్లు అందజే శా రు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ధనమణి, ఎమ్మెల్ హెచ్ పి స్వాతి, ఆశ వర్కర్ కుమారి తదితరులున్నారు.

## మిలటరీ మద్యం పట్టుకున్న ఎక్సైజ్ సిఐ శ్రీరాంప్రసాద్





నిజాంపట్నం, మేజర్ న్యూస్: మిలటరీ మద్యం అమ్ముతూ పట్టుబడిన సంఘటన మండలంలోని కోనఫలం గ్రామంలో జరిగింది. నగరం ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ సీఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం మండలంలో మిలటరీ మద్యం అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నగరం ఎక్సైజ్ సిబ్బంది మరియు బాపట్ల ఈ ఎస్ టిఎఫ్ ఎస్సై ఆరేటి శ్రీనివాసరావు వారి సిబ్బందితో కలిసి సోమవారం మండలంలో దాడులు నిర్వహించగా కళ్లిపాలెం పంచాయితీ కోన ఫలం గ్రామంలో అడుసుమల్లి వీరశంకర్ రావు అమ్మకాలు కొనసాగిస్తుండగా ఆయన వద్దనుండి 13 మిలటరీ మద్యం బాటిల్స్ కనుగొని స్వాధీనం పలుచుకు న్నట్లు అతనిపై కేసు నమోదు చేసి నట్లు సిఐ తెలిపారు. ఈ సంద ర్భంగా సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ నగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మిలటరీ మద్యం మరియు నాన్ డ్యూటి పైడ్ లిక్కర్ అమ్మకాలు జరిపిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. ఈ దాడులలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## చిన్నకండ్లేరు చెరువుకు నిధులు కేటాయించాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ టన్నెల్‌ను విజయవాడ నుండి వచ్చిన ఆలోచనాపరుల వేదిక ప్రతినిధి బృందం సోమవారం సందర్శించింది. ఈ బృందంలో రిటైర్డ్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్, నీటిపారుదల రంగ విశ్లేషకుడు టి.లక్ష్మీ నారాయణ, ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి నిపుణుడు డి. కృష్ణమూర్తి నాయుడు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై అధ్యయనం చేయడానికి ఈ బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తోంది. ఈ సందర్భంలో రిటైర్డ్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏపీ వెంకటేశ్వరరావుకు, టి.లక్ష్మీనారాయణ వారికీ చిన్న కండ్లేరు చెరువుకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని సాధన సమితి సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, కోర్లకుంట జానకి రఘు, జి.గురునాధం, జి.భాస్కర్ రెడ్డి, కె.కోటిరెడ్డి, సిపిఐ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, దేవుండ్ల శ్రీనివాస్, కె.వి.కృష్ణ గౌడ్, సాంబశివరావు, ఎర్రజర్ల శివయ్య, రైతు సంఘం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## గడియార స్తంభం ఏర్పాటుకు స్థల పరిశీలన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణ కేంద్రంలో గడియార స్తంభం నిర్మాణం కోసం సోమవారం టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ అధికారులతో కలిసి గడియారం స్తంభం సెంటర్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా అనువైన ప్రదేశంలో గడియారం స్తంభం నిర్మించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులతో కొద్దిసేపు చర్చించారు. గతంలో ఉండే గడియార స్తంభం కాలక్రమాణ అది లేకపోవడంతో ప్రస్తుతం ప్రజలు, ప్రయా ణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను గుర్తించి త్వరలో చీరాలలో గడియార స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసి డైరెక్టర్ నరసయ్య, న్యాయవాది పుల్లయ్య నాయుడు, బోయిన కేశవులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ మిద్దెపై నుంచి జారిపడి యువకుడి దుర్మరణం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలో వి.ఆర్.నగర్‌కు చెందిన యువకుడు ప్రమాదవశాత్తు మిద్దెపై నుండి జారిపడి యువకుడు దుర్మరణం చెందిన ఆదివారం జరిగినది. పోలీసుల తెలిపిన సమాచారం మేరకు సీఎస్ పురం వి.ఆర్.నగర్‌కు చెందిన బండారు తిరపతయ్య(45) ఆదివారం రాత్రి సుమారు పదిన్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు మిద్దెపై నుండి జారిపడి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వైద్యశాలకు వెళ్లేలోపు మృతిచెందారు. మృతునికి ఇద్దరు పిల్లలు గలరు. మృతుడు కూలీపని చేసుకుంటూ చిన్న పిల్లలను పోషించుకునేవాడు. మృతుని సోదరి పెనుగొండ నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు విద్యార్థినులు ఎంపిక



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జూలై 31వ తేదీన జరిగిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ హడక్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎర్రగొండపాలెం గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీల ఎంపికలో విశ్వనాథపురం జడ్.పి.హెచ్.ఎస్. విద్యార్థినిలు పాల్గొని అండర్ 14 ట్రయత్ లైన్ లో 60యం, లాంగ్ జంప్, హై జంప్లలో తువ్వదొడ్డి అమూల్య ప్రథమ స్థానంలో నిలవగా, టీవీ కావ్య ద్వితీయ స్థానం సాధించారు. కే.ఇందు అండర్ 16 విభాగంలో 60 మీ. 600 మీ.లలో ప్రథమ స్థానం సాధించి, ఈనెల బాపట్ల జిల్లా చీరాలలో 9, 10, 11 తేదీలలో జరిగే 36వ రాష్ట్రస్థాయి జూనియర్ సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాగులూరి కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు జీవీఎన్ రవీంద్రబాబు, విద్యా కమిటీ చైర్మన్ గల్లా వెంకటనారాయణ, ఉప చైర్మన్ దార్లల జయమ్మ, ఉపాధ్యాయులు, పోల్ రాజు, పేరయ్య, తారాజ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ కోటేశ్వరరావు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రజా పరిష్కార వేదికలో అందిన అర్జీలకు త్వరిత గతిన పరిష్కారం అందిస్తామని తహసీల్దార్ బివి రమణారావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఎంఈఓ జి సుబ్బయ్య, ఎపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎఈ హనుమంత రావులు పాల్గొన్నారు. ఉమ్మడి సర్వేతో పాటు పలు సమస్యలపై ప్రజలు వినతులు అందించారు.



## విగ్రహ ప్రతిష్ఠలో కోటపాటి జనార్ధన్

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని పాబోలువారిపల్లిలో భక్తిశ్రద్ధలతో సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం వేడుకల నడుమ జరగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పుష్పాలు, పటాకులతో హరివిల్లులా ముస్తాబయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు ఆయనను శాలువాతో, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జనార్దనరావు మాట్లాడుతూ ఆలయాలే మన సంస్కృతి రక్షణకు నిదర్శనం అని గ్రామాల్లో భక్తి శ్రద్ధ పెరిగేందుకు ఇది గొప్ప ప్రేరణ అన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటపాటి వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు, నెలకుర్తి మహేశ్వరరావు, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి టైపు4 వసతిగృహం త్వరలో ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని శీలం వారిపల్లె కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల ఆవరణలో నిర్మాణం పూర్తి చేసుకున్న టైపు4 కెజిబివి బాలికల వసతిగృహాన్ని పదిరోజుల్లో ప్రారంభించనున్నట్లు ఎంఇఓ ఆర్.కొండారెడ్డి తెలిపారు. సోమవారం కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల, శీలంవారిపల్లె కె.వి.యన్.యల్ హైస్కూలు ఎంఇఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం నాణ్యతను రుచిని ఎంఇఓ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో గతంలో టిడిపి ప్రభుత్వంలో సుమారు రెండుకోట్ల రూపాయల నిధులతో నిర్మాణం పూర్తిచేసుకున్న కెజిబివి టైపు4 బాలికల వసతి గృహం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ బాలికల వసతి గృహానికి వసతులు, సామాగ్రి సరఫరా పూర్తి అయిందని వార్డెన్ నియామకం జరిగిన వెంటనే హాస్టల్ ప్రారంభించనున్నట్లు ఎంఇఓ కొండారెడ్డి తెలిపారు.






# గిద్దలూరులో 'పసుపు' పండుగ

**అట్టహాసంగా గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డు చైర్మన్ల ప్రమాణ స్వీకారం**

**మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో ప్రమాణ స్వీకారం**

**కూటమి శ్రేణులతో గిద్దలూరు పట్టణంలో పండుగ వాతావరణం**

**భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు, నాయకులు**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా, వేలాది మంది కూటమి శ్రేణుల కేరింతలతో, కన్నుల పండుగగా గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డు చైర్మన్ల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. గిద్దలూరు మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లాల ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎం.ఎం.కొండయ్య, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, దర్శి యువ నాయకులు కడియాల లలిత్‌సాగర్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్ర గేయంతో సభను ప్రారంభించారు. గిద్దలూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా బైలడుగు బాలయ్య యాదవ్, కంభం మార్కెట్ యార్డు చైర్మన్‌గా పూనూరు భూపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు సభను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని ఓర్చుకోలేక వైసిపి నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ చేసుకుంటూ





తిరుగుతున్నారని, పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తే ఈ ప్రాంత రెడ్లు ఇంకా జగన్ జపం చేయటం సిగ్గుచేటని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కులం ఒక పూట అన్నం కూడా పెట్టదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అశోక్‌రెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లాగా సాధిస్తామని పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నాసిరకం మద్యాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో వైసిపి చెలగాటం ఆడుకుందని, మద్యం కుంభకోణంతో కట్టలు కట్టలుగా డబ్బులు దొరుకుతున్నాయని చెప్పారు. మద్యం కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు చట్టం నుంచి తప్పించుకొలేరన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపించేందుకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ యార్డు చైర్మన్లకు మంత్రులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియచేశారు. సభ అనంతరం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెట్ యార్డు చైర్మన్లకు వేదపండితుల ఆశీర్వచనాలు, ముస్లిం మత పెద్దలు, ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ ఇన్చార్జ్‌లు, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, ఎన్డీయే కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









# నులిపురుగుల నిర్మూలన ప్రతిష్టంగా నిర్వహించాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల




నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. బాపట్ల కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆదివారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గోడ పత్రిక, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఐటిఐ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, టెక్నికల్ కాలేజీలు అన్నింటిలోనూ ఒక సంవత్సరం దాటి 19 సంవత్సరంలోపు ఉన్న బాలబాలికలు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించాలని తెలియజేశారు. ఆరోజు మ్రింగని వారికి మా పప్ డే ఆగస్టు 20వ తేదీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు అంగన్వాడి కార్యకర్తలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం క్రింద విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించునట్లు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చుక్క రత్న మన్మోహన్, జిల్లా ఎన్ సి డి సిడి, ఆర్ బి ఎస్ కే కార్యక్రమాధికారి డాక్టర్ లలిత రాజేశ్వరి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, వైద్య ఆరోగ్యశాఖలోని ఇతర కార్యక్రమాల అధికారులు పాల్గొన్నారు.

## ఈపాస్ పోర్టల్‌లో ఎరువుల అమ్మకాల వివరాలు నమోదు చేయాలి: ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న ఎరువుల వ్యాపారస్తులకు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.సుబ్రహ్మణ్యేశ్వర రావు ఎరువుల చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యాపారస్తులందరూ ఎరువులు అమ్మిన వెంటనే ఈ పాస్ లో వాటి అమ్మకాలను నమోదు చేయాలని తెలియజేశారు. వ్యాపారస్తులందరూ విత్తన చట్టం 1983 ఎరువుల చట్టం 1985 అలాగే పురుగుమందుల చట్టం 1968 గురించి పూర్తిగా తెలుసుకుని వ్యాపారం చేయాలని తెలియచేశారు. ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘాల సీఈవోలు, డిసిఎంఎస్, సీఈఓ, ప్రైవేటు డీలర్స్ మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు హాజరయ్యారు.



## 'బాబు షూరిటీ మోసం గ్యారెంటీ'లో బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వ హామీలు నీటి మీద రాతలే అని వారి వైఫల్యాలను క్యూఆర్ కోడ్‌తో ప్రజలకు వివరిస్తూ ఉలవ పాడు గ్రామపంచాయతీలోని వరిగచేను సంఘంలో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో సోమవారం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాణికల నాగలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి, నియోజవర్గ ఎంప్లాయిస్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం, నియోజవర్గ యువజన అధ్యక్షులు మద్దసాని నవీన్, జిల్లా ఐటి వింగ్ సెక్రెటరీ కోర్టు కోటయ్య, స్థానిక నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు అమూల్యమైన వరం

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: తల్లిపాలు బిడ్డల ఆరోగ్యానికి అమూల్యమైన వరమని మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆఫీసర్ లక్ష్మీదేవి అన్నారు. సోమవారం పెదపూడి అంగన్ వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సూపర్వైజర్ నాంచారమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీదేవి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందిస్తుందన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లులకు రొమ్ము క్యాన్సర్ నిరోధకంగా పనిచేస్తుందన్నారు. తల్లిపాలలో యాంటీ బాడీస్ ఉంటాయని, ఇవి శిశువుకు ఇన్ఫెక్షన్ల వ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు. తల్లిపాలు శిశువును న్యూమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయన్నారు. పిల్లల మేధస్సును మెరుగు పరచడంలో తల్లిపాలు సహాయపడతాయ న్నారు. తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు (మురుపాలు) బిడ్డకు అమృతం లాంటివి అన్నారు. ముందుగా గ్రామంలో అంగన్వాడీలు, వైద్య సిబ్బంది ఫ్ల కార్డ్స్, బ్యానర్లు ప్రదర్శిస్తూ తల్లిపాలు ముద్దు-డబ్బా పాలు వద్దు అనే నినాదంతో ర్యాలీని నిర్వహించి మానవహారం నిర్వహించారు. అనంతరం గర్భవతులకు సీమంత కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నాంచారమ్మ, విజయలక్ష్మి, సర్పంచ్ ఆనందబాబు, ఏ ఎన్ ఎమ్ మార్తమ్మ, గర్భవతులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## అశోక్‌బాబు ఆమరణ దీక్ష విరమణ

రేపల్లె, మేజర్‌న్యూస్: రైతు సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తున్న వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ఆమరణ నిరాహార దీక్షను విరమించారు. సోమవారం సాయంత్రం రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేశారు. అశోక్ బాబు ఏదైతే రైతుల కోసం గంగోలు డ్రైన్ లో ఉన్న తూటి కాడ ను తొలగించాలని కోరినట్లు ఇరిగేషన్, డ్రైనేజీ శాఖ అధికారులు ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారం అయింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి మెరుగు నాగార్జున, మాజీ మంత్రి సాకే శైలజనాథ్, మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ పాల్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తిని శివకుమార్, తాడికొండ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జి వనమా బాల వజ్రబాబు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో దర్శి యువకుడి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శికి చెందిన ప్రైవేటు ఉద్యోగి బెంగుళూరులో రోడ్ ప్రమాదం లో మృతి చెందాడు. దర్శికి చెందిన ఎస్ఐగా పదవి విరమణ చేసిన ఎస్వీఎస్ సప్లయర్స్ అధినేత మార్తుల వెంకటేశ్వర రెడ్డి కుమారుడు ఖగోల్ రెడ్డి 31 సంవత్సరాలు. బెంగుళూరులో డేటా సెంటర్‌లో ప్రవేటు ఉద్యోగం చేస్తునాడు గత 4 సంవత్సరాలుగా లండన్‌లో ఉండి మాస్టర్ ఏంబిఏ పూర్తి చేసి గత మార్చిలో ఇండియా వచ్చి బెంగుళూరులో జాబ్ చేస్తున్నాడు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితుడితో కలిసి బెంగుళూరు వస్కోట్ లో ఉదయం 4 గంటలకు ఫోర్ ఏఎం బిర్యానీకి మోటార్ సైకిల్‌పై వెళ్ళి చూడగా అక్కడ హెూటల్ తీయక పోవుటతో వెనుక తిరిగి వస్తున్న సందర్భంగా అవిలలియ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవే ఫ్లై ఓవర్‌పై స్నేహితుడి హెలిమెంట్ కింద పడింది మోటార్ సైకిల్ వెనుక భాగంలో కూర్చుని ఉన్న ఖగోల్ రెడ్డి దిగి తెస్తున్న సమయంలో హై వే మీద గుర్తు తెలియని వాహనం డీ కొట్టగా హైవే నుంచి కింద సర్వీస్ రోడ్ మీద పడి తలకు తీవ్రంగా గాయపడిన ఖగోల్ రెడ్డి అక్కడక్కడే మృతి చెందాడు. సోమవారం బెంగుళూరులో ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించారు. మంగళవారం దర్శిలో అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వర రెడ్డికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. ఏకైక కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులులలో విషాదం నెలకొంది.

## పూల అంగడి విక్రయిస్తురాలి కుమారుడిపై దాడి



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: మద్యం మత్తులో పూల విక్రయస్తురాలి కుమారుడి తల పగులు గొట్టిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో హైవే పక్కన పూలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న మోటా తిరుపతమ్మ (80) యదావిధిగా ఆదివారం పూలు అమ్ముకుంటుండగ చీరాల నుండి బాపట్ల వైపు వెళుతున్న ఏపీ 40 బి కే 8385 నెంబర్ గల తెలుపు రంగు కారు వచ్చి ఆగింది. రూ.100 పూలు ఇవ్వమని యువకులు అడిగారని తిరుపతమ్మ పూలు ఇచ్చి డబ్బులు అడిగితే చిల్లర లేదు అని చెప్పి వెళ్ళిపోతున్న వారిని అడుకుంది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఆమె వద్దకు చేరుకొని విషయం తెలుసుకొని యువకుల వద్ద పూలు తీసుకొని మాట్లాడుతుండగా యువకులు కారు తో పరారయ్యారు. విషయం తెలుసుకున్న తిరుపతమ్మ కుమారుడు శ్రీధర్ వచ్చి జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకుంటుండగా తిరిగి వచ్చిన యువకులు కర్రతో తిరుపతమ్మ కుమారుడు మోటా శ్రీధర్ తలపై కర్రతో దాడి చేసి పరారయ్యారు. బంధువులు 108 ద్వారా ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. అవుట్ పోస్ట్ సిబ్బంది శ్రీధర్ వద్ద లిఖిత పూర్వక అర్జీ స్వీకరించి కేసు నమోదు చేశారు. వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజును వివరణ కోరగా కేసు దర్యాప్తులో ఉన్నదనీ వివరాలు సేకరించి చెబుతామన్నారు.



## కత్తివారి వివాహ వేడుకలో ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల ఎస్సీ కాలనీకి చెందిన కత్తి సురేష్ బాబు లక్ష్మీ ప్రసన్న వివాహం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పులిపాడు మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్న తిరుపతి రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, రెడ్డెం తిరుపతి రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# వీర జవాన్ల కుటుంబాలకు ఆగస్టు 15లోగా ఇంటి పట్టాల మంజూరు



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ మరియు వీఆర్వోలు, రెవిన్యూ సమావేశంలో భాగంగా తహసిల్దార్ మేక శ్రీనివాసరావు అధ్యక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, దేశ రక్షణకై పని చేసే ఆర్మీ సైనికులు యుద్ధంలో ఎవరైనా మరణించి ఉన్న వారి కుటుంబాలకు వార్ డెత్ క్రింద ఇళ్ల స్థలాలను కేటాయించే విధంగా, గుర్తించి కేటాయించిన లబ్ధిదారులను ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ గారి సమక్షంలో పట్టాలను మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు సంబంధించి మూడు అర్జీలు వచ్చాయని, అలాగే కౌలుదార్లుకు పంట సాగు హక్కు పత్రము(క్రాపు కల్టివేషన్ రైట్ కార్డ్)పొందుటకు మండల రెవెన్యూ పరిధిలో గల గ్రామల రెవెన్యూ అధికారులకు టార్గెట్లు నిర్దేశించామని, ప్రస్తుతం ఓసీ జనరల్ కేటగిరి కులాలకు సంబంధించి కూడా కౌలుదార్లకు కౌలు కార్డుల పై అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని తెలిపారు. ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పడని భూ యజమానులను గుర్తించి అర్హులైన వారిని గ్రీవెన్స్ నమోదు చేయించామని, రైతులు నీటి తీరువా బకాయిలను తక్షణమే చెల్లింపులు జరిపి ప్రభుత్వానికి సహాయ పడాలని వారన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ ఇంటి నివేశన స్థలాల విషయమై కొన్ని గ్రామాలలో మార్కెట్ రేట్లకు, గవర్నమెంట్ వారి ఇచ్చు రేట్లకు రైతులు సుముఖంగా లేరని, రేట్ల విషయమై పై అధికారులు సూచనల తరువాత రైతుల అభిప్రాయాల సేకరణ అనుమతులతో ల్యాండ్ ఎక్వియేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం రీ సర్వేలో భాగంగా కొన్ని గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించి గ్రౌండ్ ట్రూథింగ్ చేయాల్సి ఉందన్నారు. కానీ సరియైన సర్వే ఎక్యుప్మెంట్ సమస్య ఉన్నందున పై అధికారులకు తెలపడం జరిగిందని, ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో డిటి శాంతా లక్ష్మి, సీనియర్ సహాయకులు ప్రసన్నకుమారి, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# 11వ రోజు కామాక్షమ్మ అమ్మవారి శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 11వ రోజు శ్రీ బూరెల రామప్రసాద్-లలిత దంపతులు. శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూరెల అరుణకుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షమ్మ అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ అభిరామ్ అని అమ్మవారి భక్తుడు ఉన్నాడు. ధ్యాననిస్టులో ఉన్న సమయంలో మహారాజు ఆ ప్రదేశానికి వస్తారు. ఆ సమయంలో ధ్యాననిస్టులో ఉన్న ఆ భక్తుడు రాజు చూడలేదు. మహారాజు కు ,నన్ను చూసి లెగవలేదని కోపం వచ్చింది. మహారాజు ధ్యాననిస్టులో ఉన్న ఆ భక్తున్ని తట్టి లేపి తిధి అడిగాడని,భక్తుడుపూర్ణిమ అని చెప్పాడనీ







అరుణ కుమారి పేర్కొన్నారు. కానీ ఆరోజు అమావాస్య. మహారాజు కు కోపం వచ్చివెంటనే సభ ఏర్పాటు చేశాడు. అమ్మ తన బిడ్డను రక్షించుకోవడం కోసం తన చెవి కమ్మను విసిరి వేస్తుంది అంతటా వెలుగు నిండిపోయిందనీ, అమ్మ లీలలు ఎన్నెన్నో మరెన్నో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బి హేమ పద్మ, ఎం.నళిని,ఎందూరి సూర్యప్రభ, టి వాణి,దర్శి శశికళ, బొలిశెట్టి శ్రీలక్ష్మి,ఎం గృహలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తుల పాల్గొన్నారు.




## పుట్టిన పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి

దర్శి, మేజర్‌న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో సోమవారం దర్శి పురపాలక సంఘం రామాలయం గుడి శివాలయం స్ట్రీట్ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్శి ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, సుభాషిని, అనురాధలు మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దర్శి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పుట్టిన పిల్లలకి తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, డబ్బా పాలు వాడరాదని అప్పుడే బిడ్డ పుష్టికరంగా ఉంటాడని వారు తెలిపారు. తల్లి తమ బిడ్డలకు మురిపాలు మరిచిపోకుండా ఇవ్వాలని అప్పుడే బిడ్డ క్షేమంగా, దృఢంగా ఉంటారని వారు పేర్కొన్నారు. అనంతరం తల్లి పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అనేనినాదంతో తల్లులతో ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్స్ నాగజ్యోతి ,రవణమ్మ, విజయమ్మ ఎమ్మెస్ కె సరస్వతి, ఆశ వర్కర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



## సెల్‌ఫోన్ వర్క్ వద్దు.. రికార్డ్ వర్క్ ముద్దు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉలవపాడు సిడిపిఓ కార్యాలయం వద్ద ఫోన్ వర్క్ వద్దురికార్డ్ వర్క్ ముద్దు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై వేస్తున్న యాపుల భారాన్ని నిరసిస్తూ వర్కర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ వచ్చిన తర్వాత అంగన్వాడీల సమ స్యలు పరిష్కారం చేయమని, దశలవారీగా వివరించిన ప్పటికీ చెమిటి వాని ముందు శంఖం ఊదినట్లు ఉందే తప్ప పరిష్కారం లేదని తెలిపారు. త్వరలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్లు, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గర్భవతులకు పోషకాహారాన్ని క్రమం తప్పక అందించాలని కోరారు. తల్లిపాల వారోత్సవాలు మారేళ్ల గ్రామంలోని హరిజనవాడలోని అంగన్వాడి సెంటర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారెళ్ళ పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కెవి రాజు హాజరయ్యి గర్భవతులకు జాగ్రత్తలు రక్తహీనత నివారణ ఉపాయాలని సూచించారు. ప్రతి గర్భవతి తప్పనిసరిగా ఐరన్ మాత్రలు వేసుకోవాలని అదేవిధంగా అంగన్వాడీల అందించే ఆవుపాలు, కోడిగుడ్డు చిక్కిలు, ప్రత్యేక పదార్థాలు రెగ్యులర్గా తీసుకున్నట్లయితే రక్తహీనత లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నం పద్మావతి మాట్లాడుతూ ప్రతి గర్భవతి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, కాన్పు అయ్యేంతవరకు ఆకుకూరలు ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ ఏవి రవికుమార్ అంగన్వాడి టీచర్ ఏవి రమణకుమారి, పి.గాయత్రి, ఎన్.నరసింహ, బి.శ్రీదేవి, టి.రోజా వీరితో పాటుగా ఆశా కార్యకర్త పి.నాగేశ్వరమ్మ, ఎస్కే రాజ్యం పాల్గొన్నారు.

## కళ్ళు తెరిచి రైతును ఆదుకోండి: మేరుగు నాగార్జున

సూర్య ప్రతినిధి బాపట్ల



యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని అన్నారు బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మేరుగు నాగార్జున. వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తం గా రైతు సమస్యలు, ఇబ్బందులు, మోసపోయే విధానంపై ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో జిల్లాలో ఉన్న నాయకులను కలుపుకొని కలెక్టరేట్లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ లో అర్జీలు ఇవ్వాలన్న సూచనల మేరకు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతుని ఆదుకో వాలని, సంక్షేమాన్ని బిటలు చేయొద్దని సాయమందించే విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఇకనైనా క ళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతోనే కలెక్టర్ కు మెమొరండం అందిం చమన్నారు. బాపట్ల ఇంచార్జ్ కోన రఘుపతి, పర్చూరు ఇంచార్జ్ గాదె మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మోదుగుల బసవపున్నారెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెడుతున్న పోలీసులను వదలం

రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైసిపి నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులను వదిలి పెట్టమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వరికూటి అశోక్ బాబును సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ. రేపల్లె నియోజకవర్గంలో పోలీసులు, రాజకీయ నాయకులకు బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నారని పరుష పదజాలంతో దూషించారు. వైసిపి కార్యకర్తలపై వేధింపులకు పాల్పడుతూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని ఆగ్రహించారు. తాము అధికారంలోక వచ్చాక ఏ పోలీసులయితే వైసిపి నేతలపై కేసులు పెట్టారో, అదే పోలీసులపై తిరిగి రౌడీ షీట్ ఓపెన్ చేయిస్తామని హెచ్చరించారు. రైతు



సమస్యలపై పోరాడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబుపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. రానున్న రోజుల్లో వైసిపి అంటే ఏంటో పోలీసులకు చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పర్చూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి. యార్లగడ్డ మదన్, పట్టణ మండల అధ్యక్షుడు కరేటి శేషగిరి,మేడికొండ అనిల్,జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఓబెద్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, అబ్దుల్ కుదూస్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేయాలి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: రైతు పండించిన పంటలను స్వయంగా అమ్ముకోవటం ద్వారా గిట్టుబాటు ధరలతో పాటు ఆర్థిక ంగా మెరుగు పడవచ్చని మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల



శ్రీ శక్తి భవన్ కార్యాలయంలో మహిళా సంఘాల కు రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఐఎఫ్సి సెంటర్ల కార్యక్రమంలో ఏవో పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధంరం గాలైన పాడి పరిశ్రమ, పట్టు పరిశ్రమల ద్వారా రైతుల ఉత్పతులను స్వయంగా అమ్ముకునే విధ0గా కే0ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తాయని తెలిపారు. అంతేకాక అర్హత ఉండి అన్నదాత శుభీభవ డబ్బులు జుమ్మకాని రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని ఆయన కోరారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంద్వారా పండించిన కూరగాయల ఉత్పత్తులులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుమారి ఆశ్వీ రాధం, పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## పేకాట శిబిరాలపై దాడి..12 మంది అరెస్ట్

**రూ.2,08,960లు నగదుతో పాటు సెల్ ఫోన్లు, బైకులు స్వాధీనం**

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వన్ టౌన్ పోలీసులు పేకాట శిబిరాలపై మెరుపు దాడులు చేశారు. చీరాల కారంచేడు రహదారి మధ్యలో కాలువ గట్లపై పేకాట పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందుకున్న ఒకటో పట్టణ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పేకాట ఆడుతున్న 12 మంది పేకాటరాయులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ సుబ్బారావు మాట్లాడుతూ వారి వద్ద రూ. 2.08.960 నగదుతో పాటు, బైకులను, సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. పేకాటలను వ్యసనంగా చేసుకొని డబ్బులు పోగొట్టుకొని కుటుంబాలను రోడ్డున పడేలా చేసుకోవద్దని సీఐ తెలిపారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా సాంబయ్య



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఇంఫాక్ట్ సంస్థలో బాపట్ల క్లబ్ నుండి డైరెక్టర్ బి సాంబయ్య ఎంపికైనట్లు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గిరి ప్రసాద్ నియామక పత్రంను అందజే శారు.ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులకి,వ్యాపారస్తులకి,యువతకి నైపుణ్యాభివృద్ధి కలిగించడంలో ఇంపాక్ట్ కృషి చేస్తుందన్నారు. యువతకు అవగాహన కల్పించి సరైన దారిలో నడిపించడానికి ఈ ఇన్పాక్ట్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు .ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న వివిధ అధికారులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సంబయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## టాటా ఏస్ ఢీకొని ద్విచక్రవాహనదారుడికి గాయాలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం, ఖాజీపాలెం మార్గంలో ద్విచక్ర వాహనాన్ని టాటా ఎస్ ఢీకొన్న సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బుద్ధం గ్రామానికి చెందిన మిద్దిబోయిన శ్రీనివాస్ బైక్ పై రెడ్డిపాలెం నుంచి ఖాజీపాలెం వైపు వెళ్తున్న క్రమంలో టాటా ఏసీ డీ కొనడంతో శ్రీనివాస్ కాలికి గాయం కావడం తో 108ద్వారా బాపట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చందోలు ఎస్సై శివకుమార్ యాదవ్ తెలిపారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



కనిగిరి, మేజర్‌న్యూస్: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు తాపించాలని అంగన్వాడీ సూపర్ వైజర్ ఎంవిఎస్ పార్వతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కనిగిరి మండలం చినఅలవలపాడు అంగనవాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా పార్వతి మాట్లాడుతూ ముర్రు పాలలో ఉండే ఇమ్యునో గ్లోబిన్లు బిడ్డ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, ఇన్ఫెక్షన్ల నుండి కాపాడతాయని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలన్నీ ఉంటాయని చెప్పారు. ఆరు నెలల వరకు తల్లిపాలే రోజుకు 8 నుండి పది సార్లు ఇవ్వాలని ,తరువాత అనుబంధ పోషకాహారంతో రెండు సంవత్సరముల వరకు ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల గర్భాశయ, రొమ్ము క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులబారిన పడకుండా కాపాడతాయని, తల్లి పాలు ఇచ్చే సమయంలో విడుదలయ్యే ఆక్సిటోసిన్ హార్మోన్ గర్భాశయం సంకోసించడంలోనూ, ప్రసవానంతర రక్తస్రావాన్ని తగ్గిస్తుందని, డిప్రెషన్ బాధ నుండి తొలగిస్తుందని అన్నారు.గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పి.అనురాధ అంగన్వాడీ కార్యకర్తలు ఎం.జ్యోతి, కళ్యాణి గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## సీమౌత్ ఆక్రమంపై చర్యలు శూన్యం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వాడరేవులోని సీమౌత్ ఆక్రమాలపై చర్యలు శూన్యంగా మారుతున్నాయని దీనిపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి పెట్టి మత్స్యకారులకు న్యాయం చేయాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. చీరాల ఆర్డీవో కార్యాలయంలో సీమౌత్ అక్రమ విషయంలో అధికారుల చర్యలు తీసుకోవాలని కోరుతూ  వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా సముద్ర తీర సిమౌతో ఆక్రమణ విషయంలో మత్స్యకారులకు ఆక్రమణదారులకు మధ్య నెలకొన్న విషయంలో వనతాధికారుల పరిశీలించి  ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆక్రమణదారులు యధావిధిగా  పనులు చేసుకుంటున్న  అధికారులు మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సీమౌత్ ఆక్రమణ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శీలం రవికుమార్, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, ఊటుకూరు వెంకటేశ్వర్లు  తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, హాస్టల్‌ను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని చీమకుర్తి ఎమ్మార్వోకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి జిల్లా సహాయ కార్యదర్శి దేవరాజు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీమకుర్తి ఎస్సీ హాస్టల్ సమస్యలకు నిలయంగా మారింది. భోజనం రుచి కరంగా లేదని, త్రాగునీరు లేదని, కిటికీల మెస్ లు లేవు, వార్డెన్ విధులకు సక్రమంగా హాజరు కావడంలేదు. ఒక్క హాస్టల్ బాధ్యత అయినప్పటికీ చీమకుర్తిలో నివాసం వుండటం లేదు.హాస్టల్లో విద్యార్థులు ఎలా చదువుతున్నారు, వారి సమస్యలు ఏమిటి అనే విషయాలు వార్డెన్ కు తెలియడం లేదు. హాస్టల్‌లో తరుచగా ఉండే సమస్యలు గురించి చెప్పుకోవాలి అంటే హాస్టల్లో ఉండే పిల్లలకు హార్డెన్ ఎప్పుడు అందుబాటులో ఉండదు అని హాస్టల్‌లో ఉండే పిల్లలు, మరియు వారి తల్లి తండ్రులు వాపోతున్నారు. చివరకు ఒక విద్యార్థి జుట్టు కట్ చేసిన వ్యక్తి ఎవరో కూడా తెలియకపోవడం దారుణం. పేద ఆడపిల్లల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ వార్డెన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది

## కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి డివైఎఫ్ఐ అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన వారి అందరికి భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ తరుపున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె.బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో నిర్వహించిన సివిల్ కానిస్టేబుల్ పోస్టులలో రికార్డు స్థాయి మెరుగైన ఫలితాలు సాధించి, ఎంపికై విజయవంతంగా లక్ష్యాన్ని చేరుకున్న మిత్రులకు అభినంనలు తెలుపుతూ ఈ కానిస్టేబుల్ ఎంపికైన వారు ఈఫలితాలు సాధించడానికి పట్టుదలతో రాత్రులు, పగలు ఎంతో అహర్నిసలు కష్టపడి చదివి ఈ ఫలితాలలో విజయాన్ని సాధించారన్నారు. ఇంతటి విజయాన్ని అందుకున్న వారు  సమాజం, ప్రజానీకం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గతంలో రాష్ట్ర హెూం మంత్రి అనిత  అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ గత ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకటించిన 6100పోస్టులు కాకుండా ఆ నాటికి ఇంకా రాష్ట్రంలో 16,862 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో తక్షణం10,762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాము అని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్మెంట్‌కు నోటిఫికేషన్ ప్రకటిస్తామని తెలిపారు. హెూం మంత్రిగారూ ప్రకటించిన 8 నెలలు అయినా నేటికీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు అన్నారు. నాటినుండి నేటివరకు పోలీసు డిపార్ట్ మెంట్‌లో రిటైడ్ అయిన వాటితో కలుపుకొని మొత్తం పోస్టులను భర్తీ చేసేందుకు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్, పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు పీ.కిరణ్, వై.దానియేలు పాల్గొన్నారు.

## నేడు ఒంగోలులో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' ప్రారంభం : కిరణ్ కుమార్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినూత్నంగా చేపట్టిన 'రండి టి తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమంలో నేడు ఒంగోలులో ప్రారంభించనున్నారు. జిల్లా అధ్యక్షులు కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులోని రాంనగర్ 5వ లైన్ నందు గల ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ కార్యాలయం నందు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో సమస్యపైన ఒక వీడియో రూపంలో ఉద్యోగుల ముందుకు తీసుకరానున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కావూరువారిపాలెం పంచాయతీలో తోటవారిపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా తల్లులకు తల్లిపాల విశిష్టత పై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ శ్యామల మాట్లాడుతూ ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలన విధిగా అందజేయాలన్నారు. ముఖ్యంగా తల్లిపాలను బిడ్డకు అందించడం వలన ఎటువంటి ఇన్ఫెక్షన్స్ దరిచేరవని చెప్పారు. గర్భవతులు ప్రశ్నించిన తర్వాత  వచ్చే పాలు వ్యాధి నిరోధక శక్తిని అధికంగా కలిగి ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పుష్పలత, అశ్విని, శిరీష, పరంజ్యోతి,  ప్రభావతి, నాగ దివ్య, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో నిమ్మ తోటలు పరిశీలన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో నిమ్మ తోటలను ఉద్యాన శాఖ అధికారిని విష్ణుప్రియ సోమవారం పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం నిమ్మతోటలలో పులుసు పురుగు సమస్య ఎక్కువగా ఉందని గుర్తించి తగు సలహాలు, సూచనలు చేశారు. సోలార్ డ్రైయర్ పరికరాలు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలో కలవని మండలంలో నిమ్మ తోటలు ఎక్కువ ఉన్నాయి కాబట్టి ఇలాంటి సోలార్ డ్రైయర్లను వాడి రైతులు లబ్ధి పొందగలరని సూచించారు 1,40,000 రాయితీ ఉద్యాన శాఖ ద్వారాప్రభుత్వం అందిస్తుందని రైతులు దీనిని వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు. కోల్డ్ రూమ్స్ కూడా ఉద్యాన శాఖలో 35శాతం రాయితీలో కలవని సూచించారు. రైతులు ఉద్యాన శాఖ ద్వారా వచ్చిన సబ్సిడీలను వినియోగించుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



చీరాల, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ – మోసం గ్యారంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చీరాల పట్టణంలో 29వ వార్డులో చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.  కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, బాపట్ల జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షులు బత్తుల అనిల్ కుమార్, బాపట్ల జిల్లా యువజన విభాగ వైస్ ప్రెసిడెంట్ కోడూరి ప్రసాద్ రెడ్డి, చీరాల టౌన్ అధ్యక్షులు యాతం మేరి బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు, మాజీ కౌన్సిలర్ కాగితాల ప్రకాష్, మాజీ కౌన్సిలర్ బోయిన రాఘవరావు, వడ్డెర సంఘ అధ్యక్షులు తన్నీరు రమణయ్య, వల్లూరి వెంకట స్వామి, ఎందేటి దుర్గా ప్రసాద్, బట్టు లక్ష్మీ నారాయణ, తుమ్మ ఉదయ్ ప్రసాద్, జొన్నదుల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'



కనిగిరి, మేజర్‌న్యూస్: ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 5న 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' అనే వినూత్న కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాశీభట్ల రామ సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడియో, ఆడియో సందేశాలను ఉద్యోగులకు ప్రదర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దోహదపడాలని ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. ఈ సందర్బంగా కనిగిరి తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికపెన్షనర్ల సమస్యలకు మూలాలను గుర్తించి వాటి పరిష్కారం మార్గాలను వివరించడమే ఈకార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్‌బాబు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు, సంఘం కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్ చంద్ర, గోపినాథ్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి టు కంభం రోడ్డులో వేములపాడు రోడ్డులో సోమవారం ఈ చలానాను హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించడం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలియజేశారు. డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఉపముఖ్యమంత్రి కృషి




బాపట్ల, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్ శాఖ బలోపేతానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించారని తెలిపారు. విస్తరణ శిక్షణ కేంద్రం బాపట్ల పరిధిలోని పూర్వపు కృష్ణ, గుంటూరు, ప్రకాశం, ఎస్.పి.ఎస్.ఆర్, నెల్లూరు జిల్లాలలో పదోన్నతి పొందిన ఎంపీడీవోల ఒక నెలరోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓ ఎస్ డి టు డిప్యూటీ సీఎం, అదనపు ప్రభుత్వ కార్యదర్శి కె. వెంకటకృష్ణ పాల్గొని శిక్షణలో ఉన్నటు వంటి ఎంపీడీవో ల ను ఉద్దేశించి శిక్షణకు సంబంధించిన విషయాలను, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత ప్రజాహితంగా మార్చేందుకు ఉప ముఖ్య మంత్రి అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 10 వేల మందికి పైగా ఉద్యోగోన్నతులు కల్పించామని, అతి త్వరలో మరికొంత మందికి విస్తృత స్థాయిలో పదోన్నతులు కల్పించాబోతున్నామని అన్నారు. పంచాయతీ రాజ్ సంస్థలను ఆర్థిక స్వావలంబన సాధించటానికి సొంత ఆదాయవనరులను పెంపోదించుకొని సక్రమముగా వినియోగించు కోవాలని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివిధ శాఖలను సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టడానికి అధికారులు చొరవ చూపాలని నిర్దేశించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని స్థానిక పరిపాలనా తీరులో మార్పు తీసుకురావాలని తెలిపారు. ఎతి శిక్షణా కార్యక్రమములో ఈటీసీ ప్రిన్సిపల్ డి.వెంకట రావు, వైస్ ప్రిన్సిపల్ పద్మజ, బోధనా సిబ్బంది, ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లాలకు చెందిన 48 మంది ఎంపీడీవోలు మొదటి బ్యాచ్ కు హాజరయ్యారు.

## నా అనుమతితోనే కార్య స్థానం వదలాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా అధికారులు సెలవు పైన గాని, కోర్టు పనులపై గాని, శిక్షణా తరగతుల పైన గాని ఇతర ఏ సందర్భంలోనైనా ప్రధాన కార్య స్థానం వదిలి వెళ్ళేట ప్పుడు జిల్లా కలెక్టర్ వారి అనుమతి పొంది వెళ్లాలని, అట్లు అనుమతి పొందని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను హెచ్చరించారు.



## తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు పోషకాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గౌతమి తెలియజేశారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ పల్లపట్ల ప్రాజెక్ట్ సిడిపిఓ అనసూయ ఆధ్వర్యంలో సోమవారం కూచినపూడి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యురాలు గౌతమి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె సూచించారు. సిడిపిఓ అనసూయ మాట్లాడుతూ తల్లిపాలలో ఉండే యాంటీ బాడీలు బిడ్డను ఇన్ఫెక్షన్ నుండి కాపాడతాయని బిడ్డలో ఐక్యు లెవెల్స్ ఎక్కువగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, సెక్టార్ సూపర్వైజర్ లు వెంకటరత్నం,, ప్రసూయ, స్వరూపరాణి, బిపిసి స్వప్న, అంగన్వాడి కార్యకర్తలు,తల్లులు,గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంకు బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.:శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారంలో భాగంగా ఒక పేద మహిళకు 10 కేజీల బియ్యంను ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యం, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన అంజి రాజు , మంతెన హర్షవర్ధన రాజు, మంతెన నాగ వర్మ, మంతెన సుబ్బరాజు, పెనుమెత్స దిలీపు శివరామరాజు , పెనుమెత్స నరసింహా మూర్తి రాజు,నరేష్ పాల్గొన్నారు

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,74,070లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,74,070 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా 65,900 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 30,290 శాశ్వత అన్నదాన పథకానికి 44,800 పంచామృత అభిషేకం పూజలకు 27,580 ఇతర విరాళాలు 5,500 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలు అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు దేవస్థానం అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గుర్రం గృహప్రవేశంలో దారపనేని



పామూరు, మేజర్ న్యూస్: కీర్తిశేషులు గుర్రం నరసింహ నాయుడు కుటుంబ గృహప్రవేశం, పంచెల కార్యక్ర మంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొ న్నారు. గుర్రం నాగార్జున, హరిత దంపతులను గృహప్ర వేశం సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ పంచెల కార్యక్ర మంలో నాగలోకేష్, నాగశశాంక్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దారపనేని కుటుంబ సభ్యులు, గుర్రం, మేడసాని, తక్కెళ్లపాటి, ఏనుగంటి కుటుంబ సభ్యులు, బం ధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర బృందం పర్యటన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం వారు జి.భాస్కర్ గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్యం, మురుగు నీటి నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త సక్రమ నిర్వహణ, చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించి కంపోస్ట్ తయారీ, మరుగుదొడ్ల వినియోగము గురించి పలు కుటుంబాలను విచారించారు. అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్లు, పాఠశాలలో మరుగుదొడ్ల వినియోగము, పారిశుధ్య నిర్వహణ, ప్రార్ధన మందిరముల వద్ద పారిశుధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఎం కన్సల్టెన్సీ ఏ.రవీంద్రబాబు, ఎస్‌కే ఖాజావలి, పంచాయతీ కార్యదర్శి డి.శ్రీవల్లి సర్పంచ్, పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్టాంప్స్ కలెక్షన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోస్టల్ శాఖ నిర్వహించే ఫిలాటలి స్టాంప్స్ కలెక్షన్‌పై విద్యార్థులలో అవగాహనా కల్పించడానికి ప్రతి సంవత్సరం దీన్ దయాల్ స్పర్ష్ యోజన స్కాలర్షిప్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకాశం పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరిండెంట్ యండి మహ్మద్ జాఫర్ సాదిక్ తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థులు పోటీ పరిక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పరీక్షకు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. అలాగే 2024-25 విద్య సంవత్సరంలో 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు 5 శాతం రాయితీ ఉంటుందని వివరించారు. విద్యార్థులు తపాలా శాఖ నిర్వహించే రాత పరీక్ష, ప్రాజెక్ట్ పూర్తిచేయాల్సి ఉంటుందని తెలిపారు. రాత పరీక్ష సెప్టెంబర్ 30న రీజినల్ స్థాయిలో ఉంటుందని, ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 50 ప్రశ్నలకు 50 మార్కులు, మల్టిపుల్ ఛాయిస్ ఉంటుందని వివరించారు. కరెంటు అఫైర్స్, హిస్టరీ, సైన్స్, స్పోర్ట్స్, జాగ్రఫీలో ఒక్కో సబ్జెక్టుకు 5 మార్కులు మరియు లోకల్ ఫిలాటలిలో 10 మార్కులు, నేషనల్ ఫిలాటలిలో 15 మార్కులు చొప్పున ప్రశ్నలు ఉంటాయని పేర్కొన్నారు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రాజెక్ట్ పరీక్ష నిర్వహిస్తారని దీనిలో 5 పేజీలు, 500 పదాలు, 16 స్టాంపులు మించకుండా ప్రాజెక్ట్ సిద్ధం చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ స్కాలర్షిప్ పధకం కు ఎన్నికైన విద్యార్థులకు నెలకు రూ.500 చొప్పున సంవత్సరానికి రూ.6000 స్కాలర్షిప్ అందచేయబడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఆసక్తిగల విద్యార్థులు తమ అప్లికేషనలను సెప్టెంబర్ 16వ తేది లోపు సమర్పించగలని తెలిపారు. వివరాలకు దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించాలని తెలిపారు.

## భట్టిప్రోలులో శ్రీనివాసరావు సంస్మరణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, ఏఐఎఫ్టియు(న్యూ )నాయకులు, రేపల్లె ప్రాంత సిపిఐ (యం.యల్)నాయకులు కామ్రేడ్ దొంతు శ్రీనివాసరావు(వాసు)ఇటీవల మరణించారు. వారి సంస్మరణ సభ భట్టిప్రోలుబిట్రా వారి వీధిలో సోమవారం ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మర్రి వాడ వెంకటరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్) ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు కామ్రేడ్ ఉల్లిగడ్డల నాగేశ్వరరావు ,ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ గొట్టిముక్కల బాలాజీ,ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కామ్రేడ్ కూరపాటి కోటేశ్వరరావు ,కామ్రేడ్ కొతరవు సీతారామయ్య :ఓపిడిఆర్ జిల్లా నాయకులు కామ్రేడ్ నాగరాజు,దొంతు వాసు కుటుంబీకులు కామ్రేడ్ దొంతు రాంబాబు,రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఏం ఎస్ నాగరాజు తదితరులు మాట్లాడారు శ్రీనివాసరావు గారి ఇంటి వద్ద ఉమ్మడి గుంటూరు జిల్లా సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో వక్తలు కామ్రేడ్ వాసూసమారు 70 సం.రాలు పీడిత ప్రజా ఉద్యమాలలో ప్రధానంగా చేనేత సమస్యలపరిష్కారం కోసం కృషి చేసినధన్యజీవిగా పేర్కొన్నారు.సభలో పలువురు ఉద్యమ సహచరులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## తిరుపతినాయుడి నమ్మక స్థంభం... ప్రసాద్‌రావుకు నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడికి ముఖ్య అనుచరుడిగా ఉన్న నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన రాజకీయ విధేయుడు చీమలమర్రి ప్రసాద్‌రావు (84) మృతిపట్ల జిల్లాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సోమవారం జరిగిన అంతిమ దర్శన కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హాజరై పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సమాజ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, మాజీ ఎంపీటీసీ డిష్ జిలాని, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, సిపిఐ రవి, హజరత్ అలీ, భూతలపల్లి కొండారెడ్డి, చెక్ పోస్ట్ ఫిరోజ్, జిలాని, రవి తదితరులు పాల్గొని భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్:పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.వి విజయలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక గొడపాలెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ముఖ్యమైన వరమని, మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలు సంపూర్ణ ఆహారమని అన్నారు.తల్లిపాల లో యాంటీ బాటిక్ ఉంటాయని ఇవి శిశువును ఇన్ఫెక్షన్లు వ్యాధులుండి రక్షిస్తాయి అన్నారు. తల్లిపాలు పిల్లల మేధస్సుకు మెరుగుపరచడంలో సహాయ పడతాయి అన్నారు.పాలు ఇచ్చిన తర్వాత తల్లులు బిడ్డకు తేపులు వచ్చేవరకు భుజం పై పెట్టుకుని లాలించాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనకు వెళ్లినప్పుడు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గురించి వారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, కృష్ణప్రియ అంగనవాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, నీరజ,వనజ, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, నాగ జ్యోతి, పార్వతి, సుబ్బమ్మ, తల్లులు పాల్గొన్నారు.





# పేస్‌లో ప్రారంభమైన ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సర తరగతులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సోమవారం నుండి ఇంజనీరింగ్ ప్రథమసంవత్సర తరగతులు ఘనంగా ప్రారంభమైనాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాసరి రామకృష్ణ (సీఈవో – ఎఫెక్ట్రానిక్స్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్) హాజరైనారు. ఆయన మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించుటకు అవసరమైన అన్ని సదు పాయాలు పేస్ కళాశాలలో ఉన్నాయని తెలియ జేశారు. విద్యార్థులందరూ ఈ సౌకర్యాలు అన్నిటిని ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారని ఆకాంక్షను వెలిబుచ్చారు. నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లా డుతూ మా కాలేజీ మీద నమ్మకం పెట్టుకొని, ఆప్షన్లు పెట్టుకొని 100శాతం అడ్మిషన్లు భర్తీకి సహకరించిన విద్యార్థినీ విద్యార్థు లకు తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని గమ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మీ మీ బ్రాంచుల్లో ఉత్తమ ప్రతిభను కనపరచాలని మన కాలేజీకి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో సానుకూల దృక్పథంతో మంచి ఆలోచనలతో రాణిస్తేనే ఉన్నత స్థాయిలో రాణించగలరని దానికి తగినట్టుగా అన్ని విధాలుగా మీ పిల్లలను అభివృద్ధి చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్ మాట్లా డుతూ మంచి ఉద్యోగం రావడానికి కారణమైన నైపుణ్యాలను మొదటి సంవత్సరం నుండి కల్పిస్తూ తగిన శిక్షణ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ సివి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం.రమణబాబు, డీన్– ప్రథమ సంవత్సరం సుబ్బారావు, ఎంబీఏ విభాగా ధిపతి డాక్టర్ మేరీ జోన్స్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటిరెడ్డి, వివిధ భాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేశారు.

## జిల్లా అభివృద్ధిపై ఎలాంటి ప్రకటన చేయని చంద్రబాబు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదా



పొదిలి, మేజర్ న్యూస్: రైతుల్లో భరోసా నింపని చంద్రబాబు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ప్రారంభ కార్యక్రమము అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆదివారం మనం విలేకరులతో మాట్లాడుతూ రంగస్థలం సినిమా సెట్టింగ్‌ని ఈ కార్యక్రమం తలపించి నదని విమర్శించారు. 76 లక్షల మంది రైతులకు బ్యాంకు ఎకౌంట్లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్. నిధులు జమ చేస్తామని వాతలు, కోతలతో కేవలం 46 లక్షల మందికి మాత్రమే! రైతు భరోసా కల్పి ంచడం. రైతుల్ని మోసిగించడమేనని ఆరోపించారు. ఒక్క ప్రకాశం జిల్లాలోని 5 లక్షల మంది పైగా చిన్న, సన్నకారు రైతులు ఉండగా కేవలం 2,65,317 రైతులకు రైతు భరోసా నిధులు జమ చేయడం సహేతుకం కాదన్నారు. ఇది రైతుల సుఖీభవ కాదు.. రైతుల శోకో!భవగా ఈ పథకానికి నామా కరణం చేస్తే మంచిదనీ ఆయన ఎద్దేవా చేశారు. పచ్చని పొలాల మధ్యలో సూర్య భగవానుడి భగభగ లతో వేసిన నులక మంచాలు విరిగి పోవడంతో రైతు సభ సమాప్తం అయిందని, రైతులు ఎదుర్కొంటు న్న సమస్యలను చంద్రబాబు ప్రస్తావించ కపోవడం సమంజసం కాదన్నారు. పొగాకు, మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక. రోడ్డు ఎక్కితే దాని గురించి చంద్రబాబు ప్రస్తావించక పోవడం. చంద్ర బాబుది ఏ పాటిరైతు భరోసా అని,ఇచ్చిన మాట నిలబెట్టు కున్నాము, రైతు అండగా ఉంటాం అన్న చంద్రబాబు మాటలకు అర్దం లేదని తీవ్రంగా విమర్శించారు. జిల్లా అభివృద్ధిపై ఎలాంటి ప్రకటన చంద్రబాబు చేయలేదని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన మార్కాపురం జిల్లా విషయం కానీ, వెలుగొండ ప్రాజెక్టు భూ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గూర్చి ఉసేత్తక పోవడం వెలుగొండ ప్రాజెక్ట్ మొదటి దశను ఫిబ్రవరిలో పూర్తి చేస్తామని చంద్రబాబు మాట్లాడటం లో విశ్వాస నియత లేదన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్ట పోయి న రైతులకి. నష్టపరిహారం చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## ఒంగోలులో సిపిఐ ముమ్మర ప్రచారం

### మేయర్‌కు ఆహ్వాన పత్రం అందజేసిన బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీ నుండి ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు పురస్కరించుకొని ఒంగోలు నగరంలో ప్రచారం ముమ్మరం చేశారు. సిపిఐ శ్రేణులు నగరంలోని పలు ప్రాంతాలలో కరపత్రాల ద్వారా ప్రచారం చేయడమే కాకుండా ప్రజల నుండి మహాసభల నిర్వహణకు అవసరమైన నిధి కూడా వసూలు చేస్తున్నారు. ఒంగోలు నగరవాసులు సిపిఐ శ్రేణులను సాదరంగా ఆహ్వానిస్తూ తమ సమస్యలను నాయకుల ముందు ఉంచుతున్నారు, చట్టసభలలో వామపక్షాలు లేని లోటు స్పష్టంగా తెలుస్తుందని పేర్కొంటున్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు మురళి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాయి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. నాగభూషణం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, సి.బాలు, చంద్ర, తేజ,అరుణ, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## దళిత యువకుడిని హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి



చీరాల, మేజర్‌న్యూస్: తమిళనాడు రాష్ట్రంలో తమ యువతని ప్రేమించాడనే నెపంతో అగ్రకులానికి చెందిన కొందరు వ్యక్తులు దళిత యువకుడైన సంకరన్ గణేష్ అనే యువకుడిని హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. సోమవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశంలో రాష్ట్రంలో దళితులపై దాడులు హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి అన్నారు. వాటిని అరికట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే బాధితులకు న్యాయం జరిగే పరిస్థితి నేడు లేదని గుర్తు చేశారు. దళిత కుటుంబాన్ని ఆదుకొని దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. షేక్ ఖాసీం, భాజీ, అబ్దుల్ ఖాదర్, సమర్, రసీద్, రఫీ, శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్:మండలంలోని శ్రీ చిన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా గండు సుబ్బాయమ్మ మరియు ధర్మకర్తలుగా మరో ఎనిమిది మంది ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా అమ్మనబ్రోలు గ్రామంలోనీ టిడిపి పార్టీ ఆఫీసు నుంచి దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్లి గ్రామస్తుల మధ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దివంగత నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుమారుడు ముప్పవరపు సిద్ధార్థ, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ ఈధర వెంకట కృష్ణారావు (నాని), నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ వల్లేటి రంగరావు, కో యూనిట్ ఈదర అమర్ బాబు, గ్రామపార్టీ అధ్యక్షులు గుడుపూడి రాజారావు, సొసైటీ అధ్యక్షులు మారెళ్ళ జనార్ధన్ రావు, మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బేగ్, టిడిపి నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'అన్నదాత సుఖీభవ' రైతు సంక్షేమానికి నిదర్శనం







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రాష్ట్రప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద పియం కిసాన్ నిధులతో కలిపి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేయడం రైతుసంక్షేమ ప్రభుత్వానికి నిదర్శనమని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెం గయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీని వాసులు, సీనియర్ నాయకుడు యన్.సి. మాలకొండయ్య అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటివరకు పించన్లు పెంపు, మూడుగ్యాస్ సిలిం డర్లు, తల్లికి వందనం, మెగా డియస్సీ, అన్నదాత సుఖీభవ పథకం అమలుచేసినట్లు ఈనెల 15వతేది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో మహిళాశక్తి పథకం ప్రవేశ పెడుతున్నట్లు రాష్ట్రప్రజలకు విశ్వసనీయత పారదర్శక పాలనకు సంక్షేమ పథకాలు అమలు నిదర్శనమని బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య అన్నారు.

## ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పిఆర్సి కమిషన్ నియమించి వెంటనే మధ్యంతర బృతి 30 శాతం ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తపట్నం మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు మాట్లాడుతూ పి.ఆర్సి. కమిషన్ వేసి, వెంటనే ఐఆర్ 30 శాతం ప్రకటించాలి, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జగన్నాథం ప్రసాద్, బిటిఎ మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డ్‌కు ఎస్పీ ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ శాఖకు చెందిన కనిగిరి సబ్ డివిజన్ పొన్నలూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గాలంకి చెన్నయ్య ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సన్మానంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ శాలువాతో పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. గాలంకి చెన్నయ్య కుటుంబ పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ ఆర్ఐ సీతారామి రెడ్డి, ఏఆర్ఎస్ఐ కె.శ్రీనివాసరావు, కనిగిరి ఇన్స్ట్రక్టర్ ఏఆర్‌హెచ్‌సి గోపాల్ కృష్ణ పాల్గొన్నారు.